


నిజాలు నిర్భయంగా చెప్పే

# చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక




తెలంగాణ, సంపుటి : 01 సంచిక : 01 గురువారం, జనవరి 01, 2026, పేజీలు - 12 వెల : 2/-

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల**



హైదరాబాద్,డిసెంబర్ 31: ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు

మిగతా2లో...



## ప్రళయ్ పరీక్షలు సక్సెస్

**రెండు క్షిపణులను ఒకేసారి పరీక్షించిన డీఆర్‌డీవో**

న్యూఢిల్లీ: 31: దేశీయంగా అభివృద్ధి చేసిన 'ప్రళయ్' క్షిపణికి సంబంధించి ప్రయోగ పరీక్షలు సక్సెస్ అయ్యాయి. బుధవారం ఒడిశా తీరంలో ఒకే లాంచర్ నుంచి రెండు క్షిపణులను, వాటి సామర్థ్యాలను విజయవంతంగా పరీక్షించారు. 'ప్రళయ్' అనేది డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన అత్యాధునిక, వ్యూహాత్మక బాలిస్టిక్ మిస్సైల్. మిగతా2లో...

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు
- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా
- ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు
- యాప్ పై దుష్ప్రచారం చేస్తూ తప్పుదోవ పట్టించే యత్నం
- యూరియా పంపిణీపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వివరణ



హైదరాబాద్,డిసెంబర్ 31: రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు

మిగతా2లో...

# గోదావరి నీటి మళ్లింపును అంగీకరించం

**● ఏపీ ప్రతిపాదనలను అడ్డుకుంటాం ● కేంద్రంపై ఒత్తిడితో పాటు న్యాయ పోరాటం చేస్తాం: నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**



హైదరాబాద్,డిసెంబర్ 31: గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ఏ రూపంలో మళ్లించినా అంగీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారమొక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి ట్రిబ్యూనల్ 80 టీఎంసీలకు అనుమతిం చిందనీ, అంతకంటే ఒక్క చుక్కనీరు ఎక్కువ తీసుకెళ్లినా ఉపేక్షించబోమని తెలిపారు. తమ ప్రభుత్వం అడ్డుకోవడం వల్లే గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ఉపసంహ రించుకుందని వివరించారు. దాని స్థానంలో గోదావరి-నల్లమలసాగర్ ప్రాజెక్ట్‌ను ప్రతిపాదించిందని తెలిపారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), గోదావరి మిగతా2లో...



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 31: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కొత్త ఏడాది ప్రతి కుటుంబం మిగతా2లో...

## కొండాపూర్‌లో పరిశ్రమలు సిద్ధం : శ్రీధర్ బాబు



హైదరాబాద్,డిసెంబర్ 31:

మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కులో సుమారు రూ.1,000 కోట్ల పెట్టుబడితో నిర్మాణాలు పూర్తి చేసుకున్న పలు పరిశ్రమలు.. ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం సచివాలయంలో తనను కలిసిన కొండాపూర్ పారిశ్రామికవేత్తల సంఘం ప్రతినిధులతో మంత్రి భేటీ అయ్యారు.

# జనవరి 6 వరకు అసెంబ్లీ

**• నేడు కృష్ణా, గోదావరిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్**

**• 2న ఉపాధి హామీపై సభలో లఘు చర్చ**



హైదరాబాద్,డిసెంబర్ 31: అసెంబ్లీ సమావేశాలు జనవరి 6 వరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించి నట్టు తెలుస్తోంది. ఈ అంశంపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో స్పష్టత రాలేదు. బీఏసీ సమావేశం అనంతరం బిజినెస్‌కు సంబంధించి స్పష్టమైన ప్రకటన చేస్తారు. అందుకు భిన్నంగా ఈసారి ఎలాంటి అధికార ప్రకటన చేయలేదు. దాంతో ఎన్ని రోజులు నిర్వహిస్తారనే అంశంపై సర్కార్ తీసుకునే నిర్ణయమే ఫైనల్ కానుంది. అధికారులు చెబుతున్న సమాచారం ప్రకారం జనవరి 6 లేదా 7 వరకు సమావేశాలు నడపనున్నట్టు తెలుస్తోంది. జనవరి 2న ఉపాది హామీపై సభలో లఘు చర్చ జరగనుంది. మహాత్మాగాంధీ ఉపాధి హామీ స్థానంలో కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ స్కీం వల్ల తెలంగాణ ఏటా రూ.1,200 కోట్లు నష్టపోను ంది. అలాగే కార్మికుల పనిదినాలు, వేతనాలు, ఇతర అంశాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. వీబీ జీ రామ్ జీ స్కీంను రద్దు చేసి పాత చట్టానే కొనసాగించాలని

మిగతా2లో...

## ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించం

**- వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక**



నెల్లూరు, 31: ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు మిగతా2లో...

## జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

**- ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కెటిఆర్ ఆవేదన**



హైదరాబాద్,డిసెంబర్ 31 : ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్య హంకారానికి పరాకాష్ఠ అని ఆయన

మిగతా2లో...

## కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి

**మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి**



2లో

## గోదావరి నీటి మళ్లింపును అంగీకరించం

(మొదటి పేజీ తరువాయి)

వాటర్ డిస్ట్రిబ్యూట్ ట్రిబ్యూనల్ (జీడబ్ల్యూడీటీ), పునర్విభజన చట్టానికి వ్యతిరేకంగా ఏపీ తీసుకున్న నిర్ణయాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఒక వైపు కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే న్యాయ పోరాటం చేస్తామని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాశయాల్లో 200 టీఎంసీల నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నికర జలాలు కాకుండా అదనపు జలాలపై ఆధారపడి ప్రాజెక్ట్ చేపట్టడం సరికాదన్నారు.వరద రాని సీజన్‌లో నికర జలాలను మళ్లిస్తారనీ, ఫలితంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. అదనపు వాటా తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏపీ తీసుకుంటున్న ప్రణాళికలు వెలుగులోకి రాగానే తక్షణమే స్పందించి జనవరి 22న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు, జూన్ 13, 16 తేదీల్లో జలశక్తితో పాటు పర్యావరణ, అటవీ శాఖలకు లేఖలు రాశామని గుర్తు చేశారు. అంతర్‌రాష్ట్ర వివాదాలు పరిష్కారం కాలేదనీ, గోదావరి నది యాజమాన్య బోర్డు నిబంధనలకు విరుద్ధమనీ, వరద నీటి లభ్యతపై సీడబ్ల్యూసీ అనుమతి అవసరమని పేర్కొన్నారు. అయినా ఆంధ్రప్రదేశ్ గతేడాది నవంబర్ 21న డీపీఆర్ టెండర్లను పిలవడంతో, తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 16, 2025న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ నెం.1258/2025 దాఖలు చేసిందని తెలిపారు. గోదావరిలో తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల నీటి హక్కులను కాపాడుకోవడమే మా ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. తాము నిర్లక్ష్యం చేస్తున్నామని ప్రతిపక్షాలు చెప్పడం అసత్యమని తెలిపారు. తెలంగాణా నీటి వాటాల పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి తేల్చి చెప్పారు.

## జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. జాత్యహంకారం అనేది నాగరిక సమాజానికి పట్టిన అంటువ్యాధి అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. త్రిపురకు చెందిన ఎంజెల్ చక్మ మరియు అతని సోదరుడు మైఖేల్ డెహ్రాడూన్‌లో ఉన్న సమయంలో, కొందరు దుండగులు వారి రూపంపై జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ అవమానించారు. దీనిపై ప్రతిఘటించినందుకు గాను వారిపై కత్తులు, రాడ్లతో కిరాతకంగా దాడి చేశారు. 'మేము భారతీయులమే.. మా జాతీయతను నిరూపించుకోవడానికి ఇంకేం సర్టిఫికేట్లు చూపాలి?' అని ఎంజెల్ ప్రశ్నించడం ఆ అమానుష దాడికి ముందు అతను చేసిన ఆఖరి నిరసన. ఈ దాడి అనంతరం ఎంజెల్ తీవ్ర గాయాలతో దాదాపు 16 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆసుపత్రిలో కన్నుమూశాడు. అయితే ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వైవిధ్యంలో ఏకత్వం కలిగిన భారతదేశం ఇలాంటి ఎంపిక చేసిన విద్వేషాలను భరించలేదని, ఇటువంటి విష సంస్కృతి దేశ మనుగడకే ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జాత్యహంకారం ఏ రూపంలో ఉన్నా దానిపై కఠిన విధానాలు పాటించాలని, బాధితుడికి న్యాయం జరగడం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఖండనలతో సరిపెట్టకుండా, జాత్యహంకార వ్యాఖ్యలు మరియు హింసకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం స్పష్టమైన, కఠినమైన చట్టాలను తీసుకురావాలని కేటీఆర్ కోరారు. ఇలాంటి ఘటనలు విడిగా జరిగేవి కావని, సమాజంలో ద్వేషం సాధారణీకరించబడుతుందనడానికి ఇది ఒక హెచ్చరిక అని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక బీఎస్ఎఫ్ జవాను కుమారుడైన ఎంజెల్ చక్మ ఇలా జాత్యహంకారానికి బలికావడంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేటీఆర్‌తో పాటు పలువురు జాతీయ నేతలు ఈ ఘటనను ఖండించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

## కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

● డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు



**హైదరాబాద్,డిసెంబర్ 31:** ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రేడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

## నగరంలో మొదలైన తనిఖీలు

● డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్న సిపి



**హైదరాబాద్,డిసెంబర్ 31:** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడికక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశాడు. రాత్రి నగరం అంతటా 120కి పైగా కీలక పాయింట్లలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబోతున్నట్లు తెలిపాడు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని, అలాగే కోర్టు ద్వారా జైలు శిక్ష మరియు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే పక్రియను చేపడతామని హెచ్చరించారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ మాత్రమే కాకుండా అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో నలుగురికి ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ చేయడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. మద్యం సేవించిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించి, స్వయంగా డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ సేవలను లేదా డ్రైవర్లను ఆశ్రయించాలని సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి క్షేమంగా, సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం కోరింది.

## అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర

● అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే

**హన్మకొండ,డిసెంబర్ 31:** మినీ మేడారంగా పేరొందిన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించవద్దని, రహదారికి ఇరువైపులా విద్యుత్తు దీపాలు ఉండేలా చూసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో మంచుదుప్పటి

**శ్రీనగర్,డిసెంబర్ 31:** జమ్ముకశ్మీర్ లోని కశ్మీర్ లోయ లో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెదజల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర దృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి. కశ్మీర్ వ్యాలీలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో గత కొన్ని రోజుల నుంచి మంచు విపరీతంగా కురుస్తున్నది. సన్నని దూది పింజాల్లా రాలుతున్న మంచును యాత్రికులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ తెల్లని మంచు పరుచుకోవడంతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆ మంచు దృశ్యాలను సోషల్ మీడియాలో పలువురు పర్యాటకులు పంచుకున్నారు.

## నేటి నుంచి రోడ్డు భద్రతా మాసోత్సవాలు : పొన్నం

**హైదరాబాద్,డిసెంబర్ 31:** ఈనెల 1నుంచి జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ప్రతి ఒకరూ పాల్గొనాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశిం చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభమైన తెలంగాణ రవాణాశాఖ జనవరి 1 నుంచి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాలను అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.**తెలంగాణ టూరిజం పాలసీతో సమగ్రాభివృద్ధి : జూపల్లి** తెలంగాణ టూరిజం పాలసీ ద్వారా సమగ్రాభివృద్ధి సాధించిందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. 2025లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో సాధించిన ప్రగతిని, 2026లో సాధించబోయే లక్ష్యాలు, భవిష్యత్తు ప్రణాళికల గురించి బుధవారం ఆయన వెల్లడించారు. టూరిజం శాఖ పాలసీలో భాగంగా 2025-30ని అమల్లోకి తెచ్చామని తెలిపారు.



## ప్రళయ్ పరీక్షలు సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

ధ్వని వేగం కంటే ఐదు రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించగలదు. అంతేగాక తక్కువ ఎత్తులో ప్రయాణించి, శత్రువుల రాడార్‌లను తప్పించుకోగలదు. అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను కలిగివుంది. ఏకకాలంలో పలు లక్ష్యాలను ఛేధించేందుకు వివిధ రకాల వార్‌హెడ్స్‌ను మోసుకెళ్లటం దీని ప్రత్యేకత.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2026 సంవత్సరంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో తెలంగాణ వేగవంతమైన పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.2026 నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. నగరంలో వివిధ ప్రాంతాల్లో కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి 12 గంటల వరకు వినోద కార్యక్రమాలు నిర్వహించి 2026 సంవత్సరం రాగానే పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారని అని మంత్రి తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.

## యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. యాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

## జనవరి 6 వరకు అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా అసెంబ్లీలో తీర్మానం చేయనున్నట్టు సమాచారం.ఈ అంశంపై బీజేపీ మినహా అన్ని పార్టీల సభ్యులు అంగీకారం తెల్పే అవకాశం ఉంది. జనవరి 4న ఆదివారం కావడంతో సభ జరిగే అవకాశాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో 3న గోదావరి, 5న కృష్ణా జలాలపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. తెలంగాణ నీటి వాటాల విషయంలో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్న క్రమంలో ఏర్పాటు చేసిన శాసనసభా సమావేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పాలమూరు-రంగారెడ్డి, పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్ట్‌లపై క్యూసెక్కులు, టీఎంసీలు, అంకెలు, సంఖ్యలతో రెండు పార్టీలు అసెంబ్లీ వేదికగా నీళ్ల యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నేడు ప్రజాభవన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.

## కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి.. మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి

**హైదరాబాద్,డిసెంబర్ 31:** బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో 'కాంగ్రెస్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామన్నారు. ఈరోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగిం చిందని గుర్తు చేశారు. బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేస్తున్నా మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకంజ వేయకుండా అక్కడి ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బెంగాల్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా తెలంగాణపైనే ఉందని.. త్వరలో కేంద్రీకృతం చేయబోతోందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

చర్చ పాఠకులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు

చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం, జనవరి 01, 2026



## ఐఎన్టీయూసీ సత్తుపల్లి ఏరియా ఉపాధ్యక్షుడి గా తీగల క్రాంతి కుమార్ నియామకం

- ఉత్తర్వులు జారీచేసిన ఐఎన్టీయూసీ అధ్యక్షులు ,
- సెక్రటరీ జనరల్ సంజీవరెడ్డి , జనక్ ప్రసాద్



చర్చ, సత్తుపల్లి:సింగరేణి లో నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాకు ఐఎన్టీయూసీ ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి , ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ లు సత్తుపల్లి ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ గా తీగల క్రాంతి కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తీగల క్రాంతి కుమార్ సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ లకు అత్యంత సన్నిహితుడుగా , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు ముఖ్య అనుచరుడిగా ఉంటూ , యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తూ కార్మికుల మన్ననలు పొందిన నాయకుడని , ఈ నియామకం పట్ల సత్తుపల్లి సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని , కష్టపడి పని చేసిన వారిని గుర్తించి ఐఎన్టీయూసీ నాయకత్వం పదవులను కేటాయించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాపై నమ్మకంతో సత్తుపల్లి ఐఎన్టీయూసీ యూనియన్ బాధ్యతలు అప్పగించిన అధినాయకత్వానికి , జిల్లా మంత్రివర్యులు భట్టి విక్రమార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ , రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ , ప్రతి కార్మికుడి పక్షాన ముందుండి పోరాటం చేస్తూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## శాతవాహన యూనివర్సిటీ కళాశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





చర్చ:- హుస్నాబాద్:పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం రోజున ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కే. తిరుపతి రెడ్డి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరమే ప్రారంభమైన కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు కోర్సుల్లోని సబ్జెక్టు అంశాల పట్ల అవగాహన పెంచుకొని, నైపుణ్యాన్ని ప్రావీణ్యతను సాధించి మంచి మార్కులు సాధించాలన్నారుఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వాహనదారులకు నరకయాతన



చర్చ:- హుస్నాబాద్:గుంతల రోడ్డును మరమ్మతులు చేయాలి బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ డిమాండ్ ఆర్ అండ్ బి అధికారుల తాత్సారం,వాహనదారులకు నరకయాతన బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు బీజేపీ నాయకులతో కలిసి హుస్నాబాద్ పట్టణంలోని సబ్ స్టేషన్ వద్ద హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి పెద్ద గుంతలను పూడ్చాలని నిరసన తెలిపారు నిత్యం రద్దీగా వాహనాలు నడిపే వాహనదారులు నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 3 నెలల క్రితం భారీ వర్షాలకు రహదారిపై పెద్ద గుంతలు పడి, వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. రాత్రి పూట వారి వాహనాలు గుంతలో పడి గోర ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్ అండ్ బి అధికారుల తాత్సారం, నిర్లక్ష్యం మూలంగా అనేక మంది వాహనదారుల వాహనాలు పదైయి, మెకానిక్ షెడ్ కు పోతున్నాయి హుస్నాబాద్ శాసనసభ్యులు, మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే మార్గంలోనే గుంతలు ఉన్నాయి, వాహనదారుల ఇక్కట్లు కనిపిస్తాలేవా అని ప్రశ్నిస్తున్నాము. 4 వరుసల రహదారి మంజూరైందని ప్రభుత్వం చెప్పిన, పనుల్లో పురోగతి లేదని విమర్శించారు వెంటనే నిత్యం రాకపోకలు సాగే రహదారి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తున్నాములేని పక్షంలో హుస్నాబాద్ ప్రజలందరితో కలిసి ఆందోళన చేపడతామని డిమాండ్ చేస్తున్నాముఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇన్చార్జి కవ్వ వేణు గోపాల్ రెడ్డి, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారి, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి పాల్గొన్నారు.

## నవభారత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



చర్చ:- హుస్నాబాద్: పట్టణంలో నవభారత్ స్కూల్ ఆధ్వర్యంలో :ఆటపాటలతో కనువిందు చేసిన విద్యార్థిని విద్యార్థులువిద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన పాఠశాల కరస్పాండెంట్ గంగరవేణి రవి.హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో బుధవారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం చెబుతూ విద్యార్థిని విద్యార్థులు చేసినటువంటి నృత్యాలు, ఆట పాటలు అందరినీ ఎంతో అలరించాయి. కొత్త సంవత్సరంలో కొత్త ఆశలతో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు బాగుండాలని కోరుకుంటున్నట్లు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు పాఠశాల కరస్పాండెంట్ గంగరవేణి రవి అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### బసవతారకం కాలనీలో పంచాయతీ సర్పంచ్ కాశమ్మను సన్మానించిన

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, మాజీ చైర్మన్ కొత్వాల



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీ పంచాయతీకి సర్పంచ్ గా ఎన్నికైన జర్పుల కాశమ్మను రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సన్మానించారు. బసవతారకం కాలనీలోని ఆమె స్వగృహంలో కొత్వాల సర్పంచ్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు భవానీం గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :టెట్ పరీక్షలు అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలకమైన పరీక్షలు కావడంతో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో టెట్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన,సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 2026లో 4, 5, 6, 8, 9, 11, 19, 20 తేదీలలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి 11.30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.30 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని చెప్పారు. జిల్లాలో టెట్ పరీక్షలకు మొత్తం 1017 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని కలెక్టర్ వెల్లడించారు.

టెట్ పరీక్షల నిర్వహణ నిమిత్తం జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సుజాతనగర్ మండలం అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్, పాల్వంచ మండలం అనుబోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు.పరీక్షల పర్యవేక్షణ కోసం ముగ్గురు అబ్జర్వర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు నిరంతర పర్యవేక్షణ చేపట్టే విధంగా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయాలని తెలిపారు.పరీక్షలు పూర్తిగా ఆన్లైన్ విధానంలో నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని కంప్యూటర్లు, నెట్వర్క్ కనెక్టివిటీ సక్రమంగా పనిచేసేలా ముందుగానే పరిశీలించాలని, సాంకేతిక లోపాలు తలెత్తకుండా ఐటీ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. జనవరి 3వ తేదీన మాక్ టెస్ట్ను అబ్జర్వర్ల పర్యవేక్షణలో నిర్వహించి, అన్ని కంప్యూటర్లు సరిగా పనిచేస్తున్నాయా లేదా ధృవీకరించాలని ఆదేశించారు.

పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరినీ నిశితంగా పరిశీలించిన అనంతరమే అనుమతించాలని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని, గుర్తింపు కార్డు పరిశీలించిన తరువాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు.అభ్యర్థులకు పరీక్షా హాల్ వివరాలు సులభంగా తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, శౌచాలయాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. దివ్యాంగ అభ్యర్థులకు అవసరమైన సహాయకులను నియమించాలని సూచించారు.పరీక్షల సమయంలో మెడికల్ క్యాంపులు సిద్ధం చేసి, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని సంబంధిత అధికారులను సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, ముందుగానే జనరేటర్లు, ఇన్వర్టర్లు అందుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలని తెలిపారు.పరీక్ష ప్రారంభానికి ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు గంటన్నర ముందే చేరుకోవాలని, పరీక్ష సమయానికి 10 నిమిషాల ముందే గేట్లు మూసివేయాలని తెలిపారు. ఒకసారి గేట్లు మూసిన తరువాత ఎవరికీ లోపలికి అనుమతి ఉండదని, అలాగే పరీక్ష సమయం పూర్తయ్యే వరకు ఎవరినీ బయటకు అనుమతించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇన్విజిలేటర్లు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేదా లోపాలు తలెత్తితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.టెట్ పరీక్షలు ప్రశాంతంగా, న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించే దిశగా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్ అనుబోస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్, అబ్దుల్ కలాం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దయాకర్ రావు, అబ్జర్వర్లు, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. గత సంవత్సరంలో ప్రజల సహకారంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్మికులు, రైతులు, యువత, మహిళలు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ముందుకు వెళతానని, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో మరింత పురోగతి సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ధ్యేయమని అన్నారు. ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. నూతన సంవత్సరం ఆశలు, అవకాశాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా సేవలందిస్తానని ఎమ్మెల్యే కూనంనేని స్పష్టం చేశారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, ఆరోగ్యం, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదల హక్కుల పరిరక్షణకు పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలయ్యేలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలతో ముందుకు సాగే సంవత్సరం కావాలని కోరారు. ప్రజల మద్దతుతో సిపిఐ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని సాబీర్ పాషా స్పష్టం చేశారు.

## నారాయణపురం నుండి పేరువంచ బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

- నారాయణపురం ఆలయంలో ప్రత్యేక పూజలు.
- పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.
- రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, ఎమ్మెల్యే...





చర్చ, సత్తుపల్లి:కల్లూరుమండలం,నారాయణపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిదయానంద్ తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నారాయణపురం నుండి పేరువంచ కు 7 కోట్లు వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తొందరలోనే బిటి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు.రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, కల్లూరు ఆర్డీవో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ , అధికారులు మరియు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు నారాయణపురం గ్రామ నాయకులు పేరువంచ సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ పరిమి కృష వేణి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ రామగుండం ఏసిపి మడత రమేష్




చర్చ: కమాన్పూర్:కమాన్పూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను బుధవారం రామగుండం ఏసిపి మడత రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి స్టేషన్ పనితీరును సమగ్రంగా పరిశీలిస్తూ, పోలీసు యంత్రాంగం ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు.తనిఖీ లో భాగంగా స్టేషన్లోని రికార్డులు, కేసుల నమోదు విధానం, సిబ్బంది హాజరు వివరాలు, ఆయుధాగార నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ, శుభ్రత ప్రమాణాలను ఏసిపి క్షుణ?ంగా పరిశీలించారు. ముఖ్యంగా పెండింగ్ కేసుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకొని, విచారణల్లో వేగం పెంచాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా స్పందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, చట్ట పరిరక్షణలో ఎలాంటి రాజీ పడకూడదని సిబ్బందికి హితవు పలికారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, నేర నియంత్రణకు గస్తీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సాంకేతిక వసతుల వినియోగాన్ని పెంచి, ఆధారాల సేకరణలో
ఖచ్చితత్వం పాటించాలని పేర్కొన్నారు.ఏసిపి తనిఖీ సమయంలో టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు,
ఎస్సై కొట్టే ప్రసాద్ ,
పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబులెన్స్ కు దారి ఇవ్వని ఇసుక లారీలు

- ఆటో ప్రమాదం క్షతగాత్రులను తరలించేందుకు వెళ్తున్న క్రమంలో ఇసుక లారీలో మధ్యలోనే చిక్కుకున్న 108 వాహనం







చర్చ ములుగు జిల్లా బ్యూరో డిసెంబరు 31 మంగపేట :మంగపేట మండలం చుంచుపల్లి లో ఇసుక బరువును నిర్ధారించే వే బ్రిడ్జి దగ్గర (బూర్గంపాడు – ఏటూరు నాగారం ) జాతీయ రహదారిపై ఇసుక లారీలు రోడ్డుకు ఇరువైపులా నిలిపి ఉంచడంతో ఎమర్జెన్సీ 108 వాహనానికి అంతరాయం ఏర్పడింది. బ్రాహ్మణపల్లి లో రెండు ఆటోలు ఎదురెదురుగా వచ్చి ఢీకొనగా తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను తీసుకువెళ్లడానికి ఏటూరు నాగారం ఏరియా ఆసుపత్రి నుంచి 108 వాహనం బయలుదేరగా మార్గమధ్యంలో ఇసుక లారీలు రోడ్డుకు రెండు వైపులా ఉండడంతో అంబులెన్స్ వెళ్లేందుకు అంతరాయం ఏర్పడింది సుమారు 10 నిమిషాల నుండి 15 నిమిషాల వరకు బ్రాహ్మణపల్లి వెళ్లవలసిన ఎమర్జెన్సీ 108 వాహనం ఇసుక లారీల మధ్య ఉండిపోవాల్సి వచ్చింది. గమనించిన పోలీసు సిబ్బంది ట్రాఫిక్ను క్లియర్ చేసి ఎమర్జెన్సీ 108 వాహనాన్ని పంపించారు. ఈ క్రమంలో ఇసుక లారీలను నియంత్రించాలని అటుగా ప్రయాణిస్తున్న ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# యూరియా సరఫరా గ్రామల వారిగా చేయాలి

- రైతుకు ఒక యూరియా కట్టా కాకుండా రబీ సీజన్ సాగు విస్తీరం ఆధారంగా యూరియా అందించాలి
- యూరియా బ్లాక్ మార్కెట్, అదనపు ఎరువులు అంట్టగటే పద్దతి ని నిరోధించాలి
- రైతు సంఘాల ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి వినతి



చర్చ:వైరా :ఖమ్మం:– ఖమ్మం జిల్లా లో యూరియా కోసం వేలాది మంది రైతులు మన గ్రో మోర్ సెంటర్స్ మరియు సొసైటి కార్యాలయాలు వద్ద వేలాది మంది రైతులు, మహిళలు క్యూ లైన్లు నిలబడి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు యూరియా సరఫరా గ్రామల వారిగా రైతులకు సాగు విస్తీరం ఆధారంగా కూపన్లు జారీ చేసి సరఫరా చేయాలి అని తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సంయుక్త గా బుధవారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ యూరియా సరఫరా లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు. యూరియా సరఫరా లో ఇబ్బందులు తొలిగించాలని, రైతులకు అవసరమైన యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలి అని కోరారు.రైతులకు అవసరం లేని ఎరువులు యూరియా కట్టాల తో పాటు బలవంతంగా అంట్టగటారు అని అన్నారు. బ్లాక్ మార్కెట్ లో విక్రయం అధిక ధరలకు రైతులు కొనుగోలు చేయడం జరుగుతుంది అని అన్నారు బ్లాక్ మార్కెటును అరికట్టి అవసరం లేని మందులు రైతులకు విక్రయం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా సాహెబ్ రైతులు పాల్గొన్నారు

# కొత్తగూడెంలో ముత్తుట్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభం

- ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ నమ్మకాన్ని కాపాడుకోవాలి
- అనతి కాలంలో వ్యాపార పురోభివృద్ధి సాధించాలి
- ప్రారంభించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :కొత్తగూడెం పట్టణంలో గల పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు ముత్తూట్ మినీ ఫైనాన్సర్స్ గోల్డ్ లోన్ నూతన బ్రాంచ్ ను టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా నాగాసీతారాములు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుక ోవాలని ఆయన సూచిస్తూ అనతి కాలంలోనే వ్యాపార పురోభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షిం చారు. ఈకార్యక్రమంలో మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీంపాషా,ఓబీసీ జిల్లా సెక్రెటరీ బొబ్బాల.వెంకట్ యాదవ్,ప్రముఖ న్యాయవాది తెల్లబోయిన.రమేష్, వీరభద్ర ం,రవి,ఖమ్మం ఏరియా మేనేజర్ ఎం.సందీప్ కుమార్,ఎ ొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ ఎనుముల. సత్యనారాయణ , పాల్వంచ బ్రాంచ్ మేనేజర్ రమేష్, డి.ఉదయభాస్కర్ , ఖలీల్ , పాషా , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు .

# వన సంరక్షణ సమితి తో అటవీ సంరక్షణ

- వన సంరక్షణ సమితి బృందాల ఆర్థిక అభివృద్ధికి చర్యలు
- వన సంరక్షణ సమితి సమావేశ మందిరం ప్రారంభం
- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



చర్చ, సత్తుపల్లి:వన సంరక్షణ సమితి తో అటవీ సంరక్షణ, అభివృద్ధికి అటవీ శాఖ కు చక్కటి సహకారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్మించిన వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, వన సంరక్షణ సమితిని ప్రోత్సహిస్తే, అడవికి మంచి జరుగుతుందని అన్నారు. కనకగిరి, పులిగుండాల తదితర అటవీ ప్రాంతాల్లో 4 నుండి 5 వన సంరక్షణ సమితులు క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇందులో నుండి గుర్తించిన ఒక సమితిని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని వారిని ఆర్థికంగా ప్రోత్సహించడానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు విహారాలకు కోట్లు పెట్టి వెళతారని, మన చుట్టూ విహారానికి అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో పులిగుండాల, కనకగిరి హిల్స్ సుమారు 35 వేల ఎకరాలకు ఒకే బీట్ గా అటవీ ప్రాంతం విస్తరించివుందని తెలిపారు. ఈ ప్రాంతం ఎంతో బాగుందని, విదేశాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాల రేంజ్ లో వీటిని తీర్చిదిద్దే అవకాశం ఉందని అన్నారు. అడవులను రక్షించుకుంటూ, వన్యప్రాణులను కాపాడుకుంటూ, వినోదానికి, గిరిజనులకు ఉపయోగ పడి, లబ్ది కలిగే విధంగా ప్రోత్సహిస్తూ ప్రణాళిక చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కార్యాచరణకు కావాల్సిన నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అటవీ పరిరక్షణ చాలా అవసరమని, అటవీ పరిరక్షణలో పౌరులుగా మన అందరిపై బాధ్యత ఉందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, 13 లక్షల వ్యయంతో వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని నిర్మించి, ప్రారంభించుకున్నామన్నారు. 35 వేల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కబ్జా, ఆక్రమణ నుండి కాపాడడంలో వన సంరక్షణ సమితి పాత్ర కీలకంగా ఉందన్నారు. వన సంరక్షణ సమితి ఆర్థికాభివృద్ధి కి జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధాలా సహకారం ఇస్తామన్నారు. కనకగిరి, పులిగుండాల, నీలగిరి పార్క్ లలో వారాంతం గడిపేలా అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, అడవులు, చెట్లు లేకపోతే మానవ మనుగడ లేదన్నారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు ఎంతో అవసరమన్నారు. చెట్ల పెంపకం, వన సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పులిగుండాల, కనకగిరి హిల్స్ ప్రాంతాలను ప్రోత్సహించి అభివృద్ధి చేస్తే, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఆదాయంతో పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు.

అంతకుముందు మంత్రి పులిగుండాల ఎకో టూరిజం విహారానికి రెండు వాహనాలను ప్రారంభించారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారిచే ఉచితంగా పంపిణీ జ్యూస్, సబ్బులు, విస్తరాకులు తయారీ యూనిట్లను వన సంరక్షణ సమితిలకు అందజేశారు. వన సంరక్షణ సమితి సభ్యులను మంత్రి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఎఫ్ డీఓ మంజుల, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్ చౌదరి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాప్యంపై మంత్రి పొంగులేటి అసహనం

- రెండు నెలల్లో పూర్తికావాలని ఆదేశం
- పేరువంచ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ



చర్చ, ఖమ్మం :ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు నత్తనడకన సాగడంపై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బుధవారం కల్లూరు మండలం పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గారు, ఎమ్మెల్యే మట్టా రాగమయి గారితో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో గతంలో కంటే విద్యార్థుల సంఖ్య తగ్గడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి గారు, అధికారుల పనితీరును ప్రశ్నించారు. ప్రహరీ గోడ సహా పెండింగ్‌లో ఉన్న పనులన్నీ రెండు నెలల్లోగా పూర్తి కావాలని, నిర్లక్ష్యం వహిస్తే కుదరదని స్పష్టం చేశారు. తాను మళ్లీ వచ్చేసరికి పనులు పూర్తికావాలని గడువు విధించారు. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచేలా అందరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

## గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చిన నిర్మల





చర్చ:– అక్కన్నపేట్: మండలంలో బుధవారం రోజున :రామవరం గ్రామంలో ఏడో వార్డులో తాగడానికి సమస్య కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఏడవ వార్డు మెంబర్ బోనగిరి నిర్మల గారి ఆధ్వర్యంలో గ్రామంలో బోరు మోటార్ వేయించి తాగునీటి సమస్యలు తీర్చడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం ఉప సర్పంచ్ లింగాల కనకయ్య, సొసైటీ డైరెక్టర్ బుర్ర ప్రభాకర్ గౌడ్ వార్డు మెంబర్లు మెరుగు సురేష్ లింగాల ఎలేంద్ర రాజు. మధుసూదన్ రెడ్డి స్రవంతి ప్రకాష్ రెడ్డి మరియు బోనగిరి ఐలయ్య. జాతరగొండ రమేష్ అరె అశోక్ %వీణ% బషూర్ పంగ రాకేష్, శేరి కనకయ్య, శ్రీధర్ రెడ్డి. లింగాల రాజయ్య.తిరుపతి. భాస్కర్. ఎండి హాజీ. సాదు మైపాల్ రెడ్డి గ్రామపంచా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కట్కూర్ లో పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



చర్చ:– అక్కన్నపేట్:అక్కన్నపేట మండల కట్కూర్ జెడ్ పి హై స్కూల్ ఆవరణలో పి ఆర్ టీ యు టి ఎస్ –2026 క్యాలెండర్ ను అక్కన్నపేట మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రంగా, పాఠశాల హెచ్ఎం సిహెచ్. రఘు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల పిఆర్టియు టీఎస్ మండల శాఖ అధ్యక్షులు జి. నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ గుగులోతు మల్లేశం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎమ్.సంపత్ రావు , సభ్యులు కుమార స్వామి , శ్రీనివాస్, సభ్యులు, సి ఆర్ పి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మరియు భద్రాద్రి జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి వర్యులు తుమ్మల



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :ఉమ్మడి ఖమ్మం మరియు భద్రాద్రి జిల్లా ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2026 కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబం సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు- మంత్రి పొన్నం



చర్చ:– హుస్నాబాద్:రాష్ట్ర ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.2025 సంవత్సరంలోని తీపి జ్ఞాపకాలు, సాధించిన అంశాలను ,ఈ 2026 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మరిన్ని విజయాలు సాధించాలని ప్రార్థించారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో యువతకు మరిన్ని అవకాశాలు పెరిగి, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. అందరం ఐక్యతతో, ఆశావహ దృక్పథంతో కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ, రాష్ట్ర ప్రగతికి కలిసికట్టుగా కృషి చేద్దామని పేర్కొన్నారు.

## సింగరేణి క్వార్టర్స్ లోని పలు సమస్యలపై డైరెక్టర్ పా కు వినతి పత్రం అందజేశాం

- హెచ్ఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడిపల్లి కృష ప్రసాద్



చర్చ సింగరేణి: కార్పొరేట్ ఏరియా కొత్తగూడెం సింగరేణి క్వార్టర్స్ లలో కోతులు మరియు కుక్కలు, బీభత్సాన్ని సృష్టించి కార్మికులపై దాడి చేస్తూ ఎలక్ట్రిక్ వైర్లను ధ్వంసం చేస్తూ సంస్థకు మరియు కార్మికులకు నష్టాన్ని కలిగిస్తున్న నేపథ్యంలో కార్మికులు ఈ యొక్క సమస్య హాస్పటల్ ఏరియా నందు నర్సెస్ హౌటల్లో తీవ్రంగా ఉంది గతంలో కూడా డ్యూటీకి వెళ్తున్న నర్సులపై మరియు స్కూల్ కి వెళ్తున్న పిల్లలపై దాడులు చేసిన సందరాలు ఉన్నాయి అవి ఇప్పుడు ఇంకా విపరీతంగా పెరిగిపోయి కార్మికులను ఇబ్బంది పెడుతున్నాయి మరియు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మంచినీటి పథకం వల్ల కాలనీలో రోడ్లను తవ్వి పైప్ లైన్స్ వేయడం జరిగింది దానివలన రోడ్లు డ్యామేజ్ అయి ఉన్నాయి వాటిని కూడా బాగు చేయించగలరని కార్మికులు హెచ్ఎంఎస్ యూనియన్ దృష్టికి తీసుకురాగా గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష ప్రసాద్ ఆధ్వర్యంలో జీఎం వెలార్ మరియు డైరెక్టర్ గారికి సమస్యను తెలియజేస్తూ వినతిపత్రం సమర్పించడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి వెంటనే సివిల్ జిఎం గారికి ఆదేశాలు పంపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ పాల్గొన్నారు

చర్చ పాఠకులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు

## సీఎం రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



చర్చ ఖమ్మం :సీఎం రేవంత్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల. నూతన సంవత్సరంలో రైతులకు మహర్దశ పట్టేలా ప్రజా ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు

## ఐ బొమ్మ రవి కస్టడీ రిపోర్ట్‌లో కీలక అంశాలు

హైదరాబాద్, డిసెంబర్ 31: ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారుఅయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రేడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. హైఫై పబ్‌లు, ఫైవ్ స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

## యూట్యూబర్ అన్వేష్‌పై పంజాగుట్ట, ఖమ్మం పీఎస్‌ల్లో కేసులు నమోదు

హైదరాబాద్ : యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్ లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోద య్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్య లపై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు.దేవీ దేవతలను యూ ట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యా ణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణి ఫిర్యాదుపై బీఎన్ఎస్ 352, 73, 299, ఐటీ యాక్ట్ 67 కింద కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు.ఇదిలా ఉంటే యూట్యూబర్ అన్వేష్‌పై ఖమ్మం జిల్లా దానవాయిగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఖమ్మం అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఖమ్మం అర్బన్ పోలీసులు వెల్లడించారు.

## పోలీసు కుటుంబాల సంక్షేమానికి కృషి

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 31 : పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమానికి పోలీసు శాఖ కృషి చేస్తుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నర్సింహ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇటీవల నాగారం పోలీస్ స్టేషన్‌లో పని చేస్తూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన కానిస్టేబుల్ కమలాకర్ కుటుంబానికి పోలీసు చేయూత పథకం ద్వారా రూ.2 లక్షల చెక్కు అందజేసి మాట్లాడారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల తమ జీతం నుండి విరాళం అందిస్తూ పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తునందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్నకుమార్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ చారి, ఏఓ మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచందర్ గౌడ్, ఆర్ ఎస్ఐ సాయిరాం పాల్గొన్నారు.

## అర్హులకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి



నల్లగొండ, డిసెంబర్ 31 : ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి.చంద్రశేఖర్‌కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్, నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, డీఈఓ భిక్షపతి, డీసీసీ బ్యాంక్ సీఈఓ శంకర్ నాయక్, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, నల్లగొండ తాసీల్దార్ పరశురాం, ఈ- జిల్లా మేనేజర్ దుర్గారావు, కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు, జిల్లా కలెక్టర్ సీసీలు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి, పలువురు మీడియా ప్రతినిధులు పూల మొక్కలు, పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

## నేత్రదానంతో ఇద్దరికి వెలుగులు నింపిన వకీలు ప్రకాష్

- వైద్య విద్యార్థుల పరిశోధనకు మెడికల్ కాలేజీకి దేహదానం
- భారీగా తరలివచ్చిన న్యాయవాదులు, గ్రామస్తులు





చర్చ ,గోదావరిఖని: రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది గోసిక ప్రకాష్(52) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. తన మరణంలో కూడా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడమే కాకుండా.. తన దేహాన్ని కూడా వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు. న్యాయవాదిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆయన, సేవాభావంలోనూ సమాజానికి ఆదర్శంగా నిలిచారు. నేత్ర, అవయవ, శరీర దానాలపై లోతైన అవగాహన కలిగిన ప్రకాష్"నా మరణానంతరం మరొకరికి చూపు రావాలివైద్య విద్యార్థులకు నా శరీరం పాఠంగా మారాలి" అనే ఉన్నత ఆలోచనతో ముందే అంగీకార పత్రాలను సదాశయ ఫౌండేషన్ కు రాసిచ్చారు. మంగళవారం గుండెపోటుతో ఆయన అకాలంగా కన్నుమూశారు. శోకసంద్రంలోనూ కుటుంబ సభ్యులు ప్రకాష్ సంకల్పాన్ని గౌరవించారు.వారి అంగీకారం మేరకు బుధవారం సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు ఆయన నేత్రాలను బుధవారం ఉదయం తల్లి మల్లమ్మ, భార్య సునీత, కొడుకు విజయ్ వర్షిత్, కూతురు నివేదిత దానం చేశారు. ఇక్కడితో ఆగలేదు ప్రకాష్ సేవా ప్రయాణంతన పార్థివ దేహాన్ని బుధవారం సాయంత్రం రామగుండం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి దానం చేసి, వైద్య విద్యార్థుల పరిశోధనకు దోహదపడేలా చేశారు. అనాటమీ విభాగానికి పార్థివ దేహాన్ని అప్పగిస్తూ కుటుంబం మరోసారి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమాలకు ముందు గ్రామంలో నిర్వహించిన అంతిమ యాత్రలో భావోద్వేగ దృశ్యాలు కనిపించాయి. బంధువులు, స్నేహితులు, న్యాయవాదులు, గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు.అనంతరం గోదావరిఖని కోర్టు ముందు ప్రకాష్ పార్థివ దేహానికి న్యాయవాదులు ఘనంగా నివాళులు అర్పించారు. కోర్టు నుంచి మెడికల్ కాలేజీ వరకు డీజే సౌండ్ కన్నీటి వీడ్కోలు పాటలతో న్యాయవాదులు భారీ ర్యాలీగా అంతిమయాత్ర నిర్వహించారు. మెడికల్ కాలేజీకి చేరుకున్న అనంతరం ప్రొఫెసర్లు, మెడికోలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు పార్థివ దేహానికి అనాటమీ హెచ్ఓడీ శశికాంత్ ఆధ్వర్యంలో గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది ప్రకాష్ సేవా గుణాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత న్యాయవాదుల సంఘం (ఐలు) రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, కోశాధికారి ఇ.వేణుగోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, తెలంగాణ మహిళా విభాగం కన్వీనర్ చందాల శైలజ, గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ముప్పుర్తి కుమార్, కోశాధికారి ఎండీ ఉమర్, నాయకులు డి.గోపాల్ రెడ్డి, వంగ శంకర్, శ్రీలత, సబా, దేశెట్టి అంజయ్య, మల్లేశంతోపాటు సీనియర్ న్యాయవాదులు పెట్టెం శ్రీనివాస్, నడిపెల్లి కిషన్ రావు, గోపాల్ రెడ్డి, మేడి చక్రపాణి, మధు, పూర్మ శ్రీనివాస్, మహిళా జూనియర్ న్యాయవాదులు, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సానా రామక ృష? రెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, కే.ఎస్.వాసు, నూతి సురేష్ కుమార్, ఎన్.శంకర్, రఘురాం తోపాటు సీఐటీయూ అర్జీ1 అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, సిమ్స్ అనాటమీ హెచ్ఓడీ శశికాంత్, జీజీహెచ్ ఆర్ ఎమ్ వో రేణుక, డాక్టర్లు తిరుమలేశ, ఓంశాంతి, ముస్త్యాల గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదిం "దానికి కార్నియాలను దానం చేయడంతోపాటు మెడికల్ కాలేజీకి పార్థివ దేహాన్ని దానం చేసి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబ సభ్యులను, అండగా నిలిచిన న్యాయవాదులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి భీష్మాచారి, అనంత రాములు కవిత, రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు పై. మల్లికార్జున్, ప్రమోద్ కుమార్, సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నరేందర్, జీజీహెచ్ ఆర్ ఎం ఓ దండే రాజు తదితరులు అభినందించారు. నేత్ర, దేహదాత ప్రకాష్ కు జోహార్లు అర్పిస్తూ, ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు.. ఏప్రిల్ నుంచి రెండో విడత మంజూరు"

- కల్లూరు మండలంలో రూ. 15 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చర్చ, ఖమ్మం :"రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం, ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవాడి సొంతింటి కలను ఈ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుంది" అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కల్లూరు మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. సుమారు రూ. 15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నాలుగు ప్రధాన బీటీ రహదారి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి గారు మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా తీసుకెళ్తున్నామని వివరించారు. ఇప్పటికే తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, లబ్ధిదారులు నిర్మించుకునే ఇంటి స్థాయిని బట్టి ప్రతి సోమవారం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తున్నామన్నారు. వచ్చే ఏప్రిల్ నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తామని కీలక ప్రకటన చేశారు.గ్రామాల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే నారాయణపురం - పేరువంచ (రూ. 2 కోట్లు), నారాయణపురం - రామకృష?పురం (రూ. 4 కోట్లు), పేరువంచ - కుప్పనకుంట్ల (రూ. 7 కోట్లు), కొత్త నారాయణపురం - ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ (రూ. 2 కోట్లు) వరకు బీటీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. వంద శాతం ప్రతి పల్లెకు మౌలిక వసతులు కల్పించే వరకు విశ్రమించేది లేదన్నారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతన్నలకు రూ. 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేసి అండగా నిలిచామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు గురుకుల విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం పెంచి విద్యా రంగానికి పెద్దపీట వేశామన్నారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్ , ఆర్ అండ్ బి ఎస్ఈ యాకుబ్ , పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి , జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య గారు, మిషన్ భగీరథ ఈఈ పుష్పలత , కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, తహసీల్దార్ సాంబశివుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఊరవతల జాతర ఊరిలో ఆంక్షలు జాతర పేరుతో ఉపాధి కోల్పోనున్న గ్రామస్తులు



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 31 : వారంతా రెక్కాడితేగాని డొక్కాడని బడుగు జీవులు. బుక్కెడు బువ్వ, గుక్కెడు నీళ్ల కోసం ఏరోజుకు ఆరోజు బతుకు దెరువు కోసం పోరాడే చిరు వ్యాపారులు వాళ్లు, కష్టం వస్తే తల్లీ నీవే దిక్కని ఆ తల్లులపై భారం వేసి కాలం వెళ్లదీస్తుంటారు. కానీ, ఇప్పుడు ఆ వన దేవతల జాతరే వారి పాలిట ఇబ్బందికరంగా మారింది. రెండేళ్ల కోసారి ప్రకృతి మధ్యన ఆహ్లాదకర వాతావరణంలో పంచభూతాల సాక్షిగా సమ్మక్క-సారలమ్మలను కుటుంబమంతా ఆ వనదేవతలను దర్శించుకుని వారికి ఇష్టమైన బంగారం (బెల్లం) సమర్పిస్తారు.ఎదురుకోళ్లను ఎగరవేసి తమ కష్టాలు కడతేర్చు తల్లి అంటూ కోట్లాదిమంది భక్తులు ఖర్చులను, కష్టాలను మరిచి ఆ వన దేవతలను వేడుకొని సంతోషంగా పండుగ జరుపుకుంటారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మినీ మేడారాలు జాతర జరిగే పరిసర గ్రామాలలోని ప్రజలు మాత్రం ఈ జాతర వస్తుందంటేనే వారిలో ఎక్కడలేని ఆందోళన మొదలవుతుంది. ఈ జాతర ఎప్పుడు ముగుస్తుందోనని ఎదురు చూస్తుంటారు. ఎందుకంటే ఏ పండుగ వచ్చినా చిరు వ్యాపారులు పండుగ పేరుపై ఎంతో కొంత సంపాదించుకుంటారు.టెండర్లతో ఉపాధి కోల్పోతున్న వైనం.కానీ ఈ జాతర పేరుతో గ్రామాలలోని వివిధ పార్టీలు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వనదేవతల మొక్కులు తీర్చుకునే బంగారం (బెల్లం), కొబ్బరికాయలు, కోళ్లతో పాటు మద్యం టెండర్లు నిర్వహిస్తారు. దీంతో టెండర్లు దక్కించుకున్న వారు మాత్రమే సుమారు నెల రోజులకు పైగా జాతరలోనే కాకుండా గ్రామాలలో కూడా వారు మాత్రమే వాటిని విక్రయించాలి. చిరు వ్యాపారులు బెల్లం, కొబ్బరికాయలు, కోళ్లు, మద్యం అమ్మడానికి వీలు ఉండదు. దీంతో చిరు వ్యాపారాలు నెల రోజులకు పైగా తమ ఉపాధి కోల్పోయి ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది.వృద్ధులు, దివ్యాంగులు ప్రతి గ్రామంలో సుమారు పదికి పైగా బెల్ట్ షాపులు నిర్వహిస్తుండగా కిరాణా షాపు, టిఫిన్ సెంటర్లు వంటి చిరు వ్యాపారులు ( కిరాణం షాపులు) నడుపుకుంటూ పిల్లలను చదివించుకుంటూ, బీపీ, షుగర్ వంటి అనేక వ్యాధులకు నెలకు వేలల్లో ఖర్చు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ టెండర్ల ద్వారా ఆ కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి, రోజువారి ఖర్చుల తోపాటు రోగాలకు మందులు ఎలా అని ఆలోచన చేస్తూనే.. తాము కూడా పండుగను ఎలా జరుపుకోవాలని సతమాతమవుతున్నారు.జాతర మద్యం షాపులకు అనుమతులిచ్చేదెవరు? గ్రామాల్లో వృద్ధులు, దివ్యాంగులు కుటుంబానికి పెద్ద దిక్కు లేక జీవనోపాధి కరువై గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వారిపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి కేసు నమోదు చేస్తుంటారు. కానీ, జాతర టెండర్ల పేరుతో గ్రామంలో జాతర పరిసరాలలో ప్రభుత్వ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కోట్ల విలువైన మద్యం అమ్మకాలు చేస్తున్న వారిపై సంబంధించిన శాఖ అధికారులు మాత్రం చర్యలు తీసుకోరనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతరలోని మద్యం షాపులలో కల్తీ మద్యం అమ్మినా, ఇతర మండలాలను మద్యం తెచ్చినా, అధిక ధరలకు అమ్మకాలు చేపట్టిన ఏ అధికారి మాత్రం పట్టించుకోరు.గ్రామాల్లోని ఆంక్షలు పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి..జాతర పేరుతో గ్రామాలలో టెండర్లు పిలిచి, టెండర్లు దక్కించుకున్న వారు మాత్రమే నెలరోజులకు పైగా బెల్లం, కొబ్బరికాయలు, మద్యం, కోళ్లు అమ్ముకునేలా గ్రామాల్లో పెట్టే ఆంక్షలు పై జిల్లా కలెక్ట చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. టెండర్లు దక్కించుకున్న వారు మాత్రమే జాతర పరిసరాల్లో వాటిని అమ్ముకునేలా చర్యలు చేపట్టి తమను ఆదుకోవాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నారు. పదిమంది పొట్ట కొట్టి ఒకరికి పెట్టమని ఏ దేవుడు కూడా చెప్పడని, జాతర పేరుతో తమ గ్రామాల్లో అదే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగలంటేనే ఆదాయం, ఖర్చు రెండు ఉంటాయి కానీ, టెండర్ల పేరుతో తమకు ఉపాధి లేక ఆధాయం కోల్పోవడంతో, ఖర్చులను భరించడం కష్టంగా ఉంటుందన్నారు. పండుగల పేరుతో అప్పులు చేసి సంతోషాన్ని పొందాల్సి వస్తుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## యూరియా పంపిణీపై కీలక నిర్ణయం




హైదరాబాద్ : గత వానాకాలం సీజన్‌లో యూరియా కోసం రైతులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. యూరి యా కోసం రైతులు... గంటల తరబడి కిలోమీటర్ల మేర క్యూలో నిల్చుని... పడిగాపులు కాశారు. దీనిపై విపక్షాల నుంచే కాక ప్రజల నుంచి కూడా పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. దీంతో యాసంగి సీజన్ యూరియా పంపిణీ కోసం రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. యూరియా కొరతతో వర్షాకాలంలో ఇబ్బందులు పడిన రైతుల అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం... ఈ యాసంగి సీజన్‌లో ఎరువుల పంపిణీ సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో యాసంగి సాగు ప్రారంభమైంది. తెలంగాణ వ్యాప్తంగా అన్నదాతలు... 3.95 లక్షల ఎకరాల్లో వరి, 5.45 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు ప్రారంభించారు. ఈ క్రమంలో తొలి విడత యూరియా పంపిణీ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో యూరియా సరఫరాకు సంబంధించి రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎకరాకు మూడు బస్తాల యూరియా సరఫరా చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. రబీ సీజన్ కోసం కేంద్రం కేటాయించిన 20.10 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులలో 10.40 లక్షల మెట్రిక్ టన్నులు యూరియానే ఉంది.ఈ క్రమంలో యూరియా పంపిణీలో పారదర్శకత పెంచడానికి... అలానే అక్రమాలకు చెక్ పెట్టడం కోసం... ప్రతి రైతుకు ఎకరాకు మూడు బస్తాల చొప్పున యూరియా అందేలా 'ఫెర్టిలైజర్ యాప్'ను వ్యవసాయశాఖ ప్రవేశపెట్టింది. దీని కోసం పైలెట్ ప్రాజెక్ట్‌గా ముందుగా ఐదు జిల్లాల్లో యాప్ ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించారు. నల్లగొండ, ఆదిలాబాద్, పెద్దపల్లి, జనగామా, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 82,059 మంది రైతులు ఈ యాప్ ద్వారా 2,01,789 యూరియా బస్తాలను కొనుగోలు చేశారు.మిగతా జిల్లాల్లో కూడా యాప్ బుకింగ్ ద్వారా యూరియా పంపిణీ చేయాలని భావించినా... రైతుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో, వారి అవసరాలకు అనుగుణంగా పట్టా పాస్‌పుస్తకం ఆధారంగా రేషన్ పద్ధతిలో సరఫరా చేయాలని నిర్ణయించారు. వరితో పాటు మొక్కజొన్న, ఇతర పంటలకు కూడా పంట విస్తీర్ణానికి తగినట్లుగా యూరియా సరఫరా చేయనున్నారు.

# కొత్త సంవత్సరం వేడుకలపై పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలి వైరా పట్టణ ఎస్ ఐ పి రామారావు

చర్చ :వైరా :మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదు.నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది
ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదు. . ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్ మరియు " ఆర్.కె స్టా" సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ (డి.జె ) ఏర్పాట్లు నిషేధించడం జరిగింది. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్నవారికి ప్రాణాలకు ముప్పువాటిల్లే అవకాశంగలదు.



### ట్రాఫిక్ నిబ్బంధనలు :

ఈ వేడుకల సందర్భంగా ప్రతీ వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోనున్నారు.ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్ మరియు రోడ్లపై గస్తీ నిర్వహించడం జరుగుతుంది.

### స్పెషల్ పార్టీలు :

మండల పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నాము. డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భంగా ఫోటో గ్రాఫి మరియు వీడియో గ్రాఫీలు తీసిన తర్వాత వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, పోలీస్ వారి నిబంధనలు ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

### పోలీస్ వారి సూచనలు :

1) బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేధం
2) మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దు. పట్టుబడితే మైనరు పై మరియు వాహనం. యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.
3) ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేయనున్నారు..
4) అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. కావున నెమ్మదిగా నడపాలి.
5) మద్యం తాగి వాహనాలు నడపొద్దు.
6) గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తే తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదు..
7) రోడ్లపై కేకులు కట్ చేయరాదు
8)ఎటువంటి సౌండ్ సిస్టం కు అనుమతి లేదు

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- బొకేలు, శాలువాల బదులు విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రి అందించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలెక్టర్ కార్యాలయానికి కలిసేందుకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని,సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# వాల్ క్యాలెండర్ ని ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్ యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 వాల్ కేలండర్ ను బుధవారం రోజు కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ వసంత్ పాటిల్ ఆవిష్కరించారు. గత నాలుగు సంవత్సరాలనుండి ఐలు కోర్టు కేలండర్ తీసుకురావటం అభినందనీయమని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఐలు కోర్టు పాకెట్ కేలండర్ ను కూడా జిల్లా జడ్జి గారి చేతుల మీదుగా విడుదల చేశారు.కేలండర్ ఆవిష్కరణ అనంతరం ఐలు ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జడ్జి కేక్ కటింగ్ చేశారు.ఈ కార్యక్రమానికి ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ కిరణ్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత,రెండవ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ రవి కుమార్ ,మణుగూరు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ సూరెడ్డి,కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి భాగం మాధవ రావు,ఐలు నేషనల్ కౌన్సిల్ సభ్యులు జలసూత్రం శివరాం ప్రసాద్, ఐలు జిల్లా అధ్యక్షులు యమ్.వీ. ప్రసాద రావు ,ఐలు రాష్ట్ర కార్యదర్శి పానుగోటి కిషన్ రావు ,కటికం పుల్లయ్య మీసాల వెంకటేశ్వర్లు, ఐలు మహిళా వింగ్ కమిటీ సభ్యులు గాదె సునంద జి.కే.అన్నపూర? కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రావిలాల రామా రావు,కిలారు పురుషోత్తం రావు,కోర్టు కమిటీ నాయకులు దుంద్రు రమేష్ నంబూరి రామకృష? దూదిపాల రవి కుమార్ తెల్లబోయిన రమేష్ ఉప్పు అరుణ్ పగిడిపల్లి రవి దేశబోయిన రాజేందర్ అభిషేక్ కోర్సా పాపా రావు మణుగూరు కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పోశం భాస్కర్, రామ్మోహన్ భద్రాచలం కోర్టు కమిటీ అధ్యక్షుడు బందారు అరుణ్ చంద్ పాల్గొన్నారు

# చుంచుపల్లిలో యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

- చూసీ చూడనట్టు వదిలేస్తున్న రెవెన్యూ అధికారులు
- భూగర్భ జలాలకు ముప్పు ఆందోళనలో గ్రామ ప్రజలు



చర్చ, చుంచుపల్లి :చుంచుపల్లి ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతుండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. నదీ గరాటు, వాగులు, లోతట్టు ప్రాంతాల్లో అనుమతి లేకుండా ఇసుక తవ్వకాలు జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
ఇసుకను అధికంగా తొడటం వల్ల భూగర్భ జలాల స్థాయి వేగంగా తగ్గిపోతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో బోర్లు ఎండిపోతుండగా, రానున్న రోజుల్లో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్రమంగా ఇసుక తరలించేందుకు రాత్రి వేళల్లో ట్రాక్టర్లు, లారీల ద్వారా రవాణా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక అక్రమార్కులతో ఉన్న ముడిపాటు కారణమా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.ఈ అక్రమ ఇసుక రవాణా వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడమే కాకుండా, గ్రామంలో రహదారులు దెబ్బతిని ప్రమాదాలు పెరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. పంట భూములు కూడా ప్రభావితమ వుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను పూర్తిగా నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని, జిల్లా ఉన్నత అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు.

# ఊరేగింపు సినిమా నిర్మాత నటుడు డివిఎస్ నారాయణ కన్నుమూత







చర్చ : వైరా : వైరాకు చెందిన దార్న వెంకట సత్యనారాయణ (77) బుధవారం ఉదయం 6 గంటలకు హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు డివిఎస్ నారాయణ వైరా గ్రామంలో పుణ్య దంపతులైన రామయ్య సీతమ్మలకు జన్మించారు రంగస్థలం నటులుగా పేరెన్నిక గన్న నటులు ప్రయోక్త దర్శకులు ఖమ్మం నగరంలో నిర్మించిన ఊరేగింపు సినిమా నిర్మాత బాబు మోహన్ అన్నపూరల వంటి సినీ కళాకారులతో ఎన్నో నాటకాలలో పాత్రలు పోషించిన ఉత్తమ నటులు డివి ఎస్ నారాయణ వీరు ఏక్ దిన్ కా సుల్తాన్ హాస్య నాటికను 125 ప్రదర్శనలు తులసీ తీర్థం 50 ప్రదర్శనలు ఒక దీపం వెలిగింది సాంఘిక నాటికను 30 ప్రదర్శనలు ఇచ్చి ప్రజల అభిమానాన్ని చొరగున్న సీనియర్ రంగస్థలం నటులు జిల్లాలో కళాకారులు స్నేహితులు ముద్దుగా డివిఎస్ అని పిలుస్తుంటారు. ఒక దీపం వెలిగింది నాటికను ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు సాతులూరి సంపత్ కుమార్ అసోసియేషన్ స్థాపించి వీరు పరీక్ష ఇంటర్వ్యూ తెరవెనుక కుక్క వశీకరణం మొదలైన సాంఘిక నాటకాల్లో కళాకారులుగా జీవించారు.వైరాలో అనేక నాటక ప్రదర్శనలు ఇచ్చారు. ఆగస్టులో ఖమ్మంలో నెల వెన్నెల కార్యక్రమాల్లో ఖమ్మం కళాపరిషత్ ప్రజానాట్యమండలి అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ వారు ఘనంగా సన్మా నించి జిల్లా కలెక్టర్ చే అవార్డును అందజేశారు ఖమ్మం జిల్లాలో ఆణిముత్యం లాంటి కళాకారుడిగా గుర్తింపు పొందిన సీనియర్ కళాకారులు డివిఎస్ నారాయణ మృతి చెందటం పట్ల నాటక రంగానికి తీరని లోటు జరిగిందని తోటి కళాకారులు డాక్టర్ నాగబత్తిని రవి షేక్ సొందుహెబ్ దాసరాజు కుటుంబరావు కట్టా కృషా?ర్జునరావ్ ఏధు నూతల బుచ్చి రామారావు నాగబత్తిని భాస్కరరావు ఊరుకొండ వెంకటేశ్వరరావు సంపసాల వరదరాజు షేక్ పాషా వెరుకుమల్లి వెంకటేశ్వరరావు చల్లా కృషా?రావు నూతకాని ప్రేమ్చంద్ బొర్రా రాజశేఖర్ నూతకాని జైపాల్ పెనుగొండ రామారావు బొర్రా గోవిందరావు దార్నా రాజశేఖర్ కట్ల రంగారావు మేడ ప్రసాద్ నూతకాని శ్రీకాంత్ నాయుడు సత్యనారాయణ నూతి వెంకటస్వామి నూతి సత్యనారాయణ బబూరి జగన్ మోహన్ రెడ్డి తల్లపురెడ్డి గోపాలకృషా?రెడ్డి మాదినేని లక్ష్మణరావు మాదినేని దుర్గప్రసాద్ వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాదరావు విట్టపల్లి సత్యంబాబు పెద్ద ప్రోలు లక్ష్మయ్య లగడపాటి ప్రసాద్ పెరుగు గోపాలకృష తదితరులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు

# భద్రాద్రి ఆలయ మాస్టర్ ప్లాన్ పై దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ ఐఏఎస్ తో సమీక్షించిన మంత్రి తుమ్మల

- జూలై 23 2027 నుండి ప్రారంభం కానున్న పుష్కర ఏర్పాట్లపై సమీక్ష
- భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ ఆగమ శాస్త్రం ప్రకారం జరగాలి
- దశల వారీగా మూడు ఏళ్ళలో విస్తరణ పనులు పూర్తి చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన
- కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు
- దేవాదాయ శాఖ కమీషనర్ కు మంత్రి తుమ్మల దిశానిర్దేశం



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. మార్చి 2026 లో శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షించారు. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు ముఖ్యమంత్రి ఆదేశాలతో రూ. 34 కోట్లు విడుదల చేయడం తో భూ సేకరణ పూర్తి చేయడం జరిగింది. ఆలయం విస్తరణ పనులు కోసం భూ సేకరణ పూర్తవడంతో ఆలయం మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార నిర్మాణాలు చేపట్టాలని,ఆగమ శాస్త్రం ప్రకారం ఆర్కిటెక్ట్ ఇచ్చిన డిజైన్లు (మాస్టర్ ప్లాన్) ముఖ్య మంత్రి ఆమోదం తో ఫైనల్ చేసి పనులు మొదలు పెట్టాలని మంత్రి తుమ్మల సూచించారు. దీంతో దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణం చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. బుధవారం నాడు హైదరాబాద్ సచివాలయం లో దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ తో ఆలయ విస్తరణ పనులు పై మంత్రి తుమ్మల చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం 1664 లో భక్త రామదాసు నిర్మాణం చేశారు. పెరుగుతున్న భక్తుల సౌకర్యం కోసం ఆలయం విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర?యించింది. రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు దశల వారీగా మూడు ఏళ్ళలో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూ సేకరణకు కావలసిన నిధులను విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు. నమూనాలు సిద్ధం... శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించేలా మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. గోదావరి పుష్కరాలు కుంభ మేళా మాదిరి ఏర్పాట్లు;
వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమీషనర్ తో చర్చించారు. పుష్కర ఏర్పాట్లపై అన్నీ శాఖలతో సన్నాహక సమావేశం నిర్వహించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కుంభమేళా తరహాలో భద్రాచలం లో పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం దర్శనానికి మరియు గోదావరి నదిలో పుష్కర స్నానానికి లక్షలాది మంది భక్తులు వస్తారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్నానాల ఘాట్లు ఏర్పాటు చేయాలని వసతి కేంద్రాలు, మెడికల్ క్యాంప్ లు శానిటేషన్, తాగునీరు, రవాణా సౌకర్యాలు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.2003 లో 2015 లో గోదావరి పుష్కరాలు సమయంలో మంత్రిగా ఉన్న తుమ్మల అప్పటి అనుభవాలను గుర్తు చేసారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ప్రణాళికలు పై ఎండోమెంట్ కమీషనర్ కు మంత్రి తుమ్మల తన అనుభవాలు వివరించారు.
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణ ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా ఉండాలని కోట్లాది మంది భక్తులు మెచ్చేలా పుష్కరాల ఏర్పాట్లు చేయాలని ఎండోమెంట్ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల ప్రభుత్వ విధానం వివరించారు.

చర్చ పాఠకులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు

## న్యూ ఇయర్ వేడుకల్లో హద్దుమీరితే ఇక



**అనంతపురం:** ఆంగ్ల నూతన ఏడాది వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని, 31న అర్ధరాత్రి 1 గంట వరకూ మాత్రమే అనుమతి ఉంటుందని ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. టపాసులు, డీజేలు నిషేధమని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యూ ఇయర్– 2026 వేడుకలు ప్రజలు ఇళ్లలోనే ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. జాగ్రత్తలు పాటిస్తూ...ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతపురం నగరంతోపాటు అన్ని మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల్లో ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు.జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేయాలన్నారు. ఎవరూ రహదారులను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించవద్దన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడపడం వంటి కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఎమ్మెల్యే ప్రసాద్ మండిపాటు వీధి రౌడీల్లా వైసీపీ నేతలు, కార్పొరేటర్లు




**అనంతపురం:** కొందరు వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మండిపడ్డారు. టీడీపీ అర్బన్ కార్యాలయంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 126 మంది క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులకు ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలు అందించారు. ఆయన మాట్లాడుతూ... సుపరిపాలన కార్యక్రమాన్ని అనంతపురం పార్లమెంట్‌లోనే అర్బన్ నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపారన్నారు. సూపర్ సిక్స్–సూపర్‌హిట్ సభ విజయవంతం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో 50 డివిజన్ల, నాలుగు పంచాయతీల్లో మనమే విజయం సాధించాలన్నారు.నగరంలోని కొందరు వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు వీధిరౌడీల్లా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే అనంత వైసీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి స్టేషన్ మీదకుపంపుతున్నారంటూ ఫైర్ అయ్యారు. వీధి రౌడీల్లా పోలీసులపై దూషణలకు దిగుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులపై ఎలా దౌర్జన్యం చేస్తారంటూ ఆయన నిలదీశారు. తామే అక్రమ కేసులు పెట్టి ఉంటే ఒక్క నాయకుడు కూడా ఇప్పుడు ఇలా రోడ్ల మీదకు వచ్చి మాట్లాడేవారు కాదన్నారు.

## శివలింగం ధ్వంసం ఘటన నిందితుడి అరెస్ట్



**అమలాపురం, డిసెంబర్ 31:** ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కపాలేశ్వర స్వామి శివలింగం ధ్వంసం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. 24 గంటల్లోనే కేసును ఛేధించి.. నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసుపై అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మీడియాతో మాట్లాడుతూ.. ఆలయ ఉద్యోగులతో వివాదాలే శివలింగం ధ్వంసానికి కారణమని తెలిపారు. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో శివలింగం ధ్వంసం కేసులో రామచంద్రపురం మండలం తోటపేటకు చెందిన శీలం శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశామన్నారు.ఇంటి వద్ద ఆలయ ఉద్యోగులతో పంట కాలువ స్థలం వివాదం నేపథ్యంలోనే ఈ సంఘటన జరిగిందని వెల్లడించారు. ఆలయ పూజారి శివలింగానికి పూజ చేయడం చూసి రాత్రి ఒంటిగంట సమయంలో శ్రీనివాస్ శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు.ల మీదకు వెళుతుందని పక్కా ప్రణాళికతో నిందితుడు శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు. శ్రీనివాస్‌కు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేదని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసులకు ఎస్పీ రాహుల్ మీనా రివార్డులు అందజేశారు.

## చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా



**ఎన్టీఆర్ జిల్లా:** కూటమి సర్కార్ పాలనలో రాష్ట్రం చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా ముందుకు సాగుతోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన రాష్ట్రాన్ని.. సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెట్టారని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం.. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులతో పాటూ రూ.1.35 లక్షల కోట్లతో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాట యయ్యాయని గుర్తుచేశారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. అలాగే విద్య వ్యవస్థలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని దేవినేని పేర్కొన్నారు.

# హిందూ ధర్మం, సనాతన ఆచారాలకు లోటు జరిగితే సహించం: మంత్రి ఆనం



**నెల్లూరు, డిసెంబర్ 31:** కోనసీమ జిల్లా ద్రాక్షారామంలోని భీమేశ్వరస్వామి ఆలయంలో శివలింగాన్ని ధ్వంసం చేయడం ద్వారా హైందవుల మనోభావాలు దెబ్బదీశారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించామన్నారు. సీసీ కెమెరా ఆధారంగా దోషులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. బుధవారం నెల్లూరులో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవి చంద్ర, స్థానిక లోక్‌సభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. బైక్‌పై వచ్చిన వ్యక్తి తనని గుర్తు పట్టకుండా.. ముఖాన్ని దాచుకొని వచ్చినట్టు నిర్ధారణకు అధికారులు వచ్చారన్నారు. ఆలయంలో వ్యక్తిపై ఉన్న కోపాన్ని ఇలా విధంగా చూపినట్టు గుర్తించారని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ శివలింగన్ని ఏర్పాటు చేసి పూజలు జరిపించారని వివరించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు.ఇక నంద్యాలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దేవుడి అలంకరణ కోసం వినియోగించే వస్తువులు నకిలీ వెండి వస్తువులని తేలిందన్నారు. వెండి ఆభరణాలు.. ఎలా నకిలీ వస్తువులుగా మారాయనే దానిపై విచారణ జరిపిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కేసులు నమోదు చేయాలని ఇప్పటికే ఎండోమెంట్ అధికారులకు ఆదేశించామని గుర్తు చేశారు.సింహాచలం శ్రీలక్ష్మినరసింహ స్వామి ఆలయంలో ప్రసాదం తయారీ కౌంటర్లో తప్పు చేసిన వ్యక్తిపై చర్యలకు ఇప్పటికే ఆదేశించామని వివరించారు. ప్రసాదంపై భక్తుల ఆరోపణలకి స్పందించాల్సిన అధికారి.. వారిపై దురుసుగా ప్రవర్తించడం కరెక్ట్ కాదన్నారు. హిందూ ధర్మం, సనాతన ఆచారాలకు లోటు జరిగితే ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ఆయన హెచ్చరించారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా గత ఏడాది వైష్ణవ ఆలయాలను 5.5 లక్షల మంది భక్తులు దర్శించుకుంటే... ఈ ఏడాది 7.5 లక్షల మంది ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారని గణాంకాలతో సహా వివరించారు. ప్రజల్లో ఆధ్యాత్మికంపై నమ్మకం పెరుగుతుంది. ఇది ప్రభుత్వ పాలనకు అద్దం పడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. తిరుమలలో మంగళవారం ఆన్ లైన్ ద్వారా అవకాశం పొందిన 75 వేల మంది ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారన్నారు. రామరాజ్య స్థాపనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పెద్ద పీట వేస్తున్నారని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నింటిని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం.. రెండు ఒకదానితో మరొకటి పోటీపడుతున్నాయి. ప్రజలకి రూ. వేల కోట్లు అనేక పథకాలు ద్వారా పంపిణీ చేశామన్నారు.ఏఎస్ పేటలో అభివృద్ధి జాతర జరుగుతోందని ఎంపీ వీపీఆర్ తెలిపారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి జాడే కనిపించలేదని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఒక రోజు ముందే సీఎం చంద్రబాబు పింఛన్ల పంపిణీ చేశారని వివరించారు. ఆర్థికలోటు ఉన్నప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోటీ పడి అభివృద్ధి చేస్తున్నామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవి చంద్ర తెలిపారు. ప్రతిపక్ష పార్టీ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతూ దుష్ప్రచారం సాగిస్తుందని వైసీపీపై మండిపడ్డారు.

## చెప్తే విన్నారా ఫలితం అనుభవిస్తున్నారు కొడాలి నాని, వంశీపై టీడీపీ సీనియర్ లీడర్




వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ గురించి తెలుగు రాజకీయాలపై కనీస అవగాహన ఉన్నవారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏ పార్టీలో ఉన్నా కూడా దూకుడైన రాజకీయాలతో పాలిటిక్స్‌లో తమదైన ముద్ర వేశారిద్దరూ. తెలుగుదేశం పార్టీ అంటే విరుచుకుపడే ఈ ఇద్దరు నేతలు.. గతంలో టీడీపీలో పనిచేసిన వారే కావడం విశేషం. అయితే వివిధ రాజకీయ పరిస్థితులు, పరిణామాల మధ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కొడాలి నాని , వల్లభనేని వంశీ.. వైఎస్ జగన్‌కు నమ్మకస్తులుగా మారిపోయారు. వైఎస్ జగన్ మంత్రివర్గంలో కొడాలి నాని మంత్రిగా కూడా పనిచేశారు. ఇక 2024 ఎన్నికల్లో పక్కాగా గెలుస్తామని అనుకున్న ఇద్దరు నేతలు.. ఓటమి పాలయ్యారు.అటు గుడివాడ నుంచి కొడాలి నాని.. ఇటు గన్నవరం నుంచి వల్లభనేని వంశీ టీడీపీ అభ్యర్థుల చేతిలో ఓటమి చవిచూశారు. ఆ తర్వాత వల్లభనేని వంశీని పలు కేసులు చుట్టుముట్టడం.. ఆయన జైలుకు వెళ్లడం కూడా తెలిసిందే. ఇక కొడాలి నాని అనారోగ్యానికి గురై.. ఆపరేషన్ చేయించుకుని ప్రత్యక్ష రాజకీయాల నుంచి ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే ఈ ఇద్దరు నేతలపై టీడీపీ సీనియర్ నేత కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్య చౌదరి .. కొడాలి నాని, వల్లభనేని వంశీపై కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం రాజమండ్రిలో విలేకర్లతో మాట్లాడిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి కీలక వ్యాఖ్యలు చేశారు.కొడాలి నాని, వల్లభనేని వంశీకి నోరు అదుపులో పెట్టుకోమని గతంలో చాలాసార్లు చెప్పానన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి.. తన మాట వినకపోవటంతో ఇప్పుడు ఫలితాన్ని అనుభవిస్తున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే ఎన్ని అవమానాలు ఎదురైనా, ఇబ్బందులు వచ్చినా కూడా ఏపీలో కూటమి కొనసాగుతుందని గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు. వైఎస్ జగన్‌ను మరోసారి అధికారంలోకి రానివ్వబోమని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు విజనరీ లీడర్ అని అభివర్ణించిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి.. ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ అర్థం చేసుకుని, చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తున్నారని చెప్పుకొచ్చారు. అయితే కూటమి సఖ్యతను చెడగొట్టేందుకు వైసీపీ యత్నిస్తోందని ఆరోపించారు.

## వైసీపీ కీలక నేత చెప్పాడనే ఆయన అకౌంట్‌లో డబ్బులు వేశాం




**తిరుమల :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన కేసులో కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని సిట్ అధికారులు నెల్లూరులో ప్రశ్నించారు. ప్రశాంతిరెడ్డి 2019 సెప్టెంబర్ నుండి నాలుగు నెలల పాటు టీటీడీలో కొనుగోళ్ల కమిటీ సభ్యురాలిగా పనిచేశారు. ఈ సమయంలో జరిగిన నెయ్యి కొనుగోళ్లపై అధికారులు ఆరా తీశారు. ముఖ్యంగా నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు ఎలా పిలిచారు, ఆ ప్రక్రియలో పాటించిన విధివిధానాలు ఏమిటని ప్రశాంతిరెడ్డిని అధికారులు అడిగినట్లు తెలుస్తోంది. అప్పటి టీటీడీ చైర్మన్, కొనుగోళ్ల కమిటీలోని ఇతర సభ్యులను ప్రశ్నిస్తున్న సమయంలోనే, ఆమెను కూడా విచారణకు పిలిచారు. ఈ కేసులో కల్తీ నెయ్యి సరఫరాకు సంబంధించి పూర్తి వివరాలు రాబట్టే పనిలో ఉన్నారు సిట్ అధికారులు.టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్న అప్పన్న బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడంపై ప్రశాంతిరెడ్డి వివరణ ఇచ్చారు. ఒక కీలక వైఎస్సార్‌సీపీ నాయకుడి అభ్యర్థన మేరకే ఈ డబ్బులు జమ చేశామని.. మానవతా దృక్పథంతోనే ఈ సహాయం చేశామని ఆమె తెలిపారు. గతంలో వైఎస్సార్‌సీపీకి చెందిన ఒక ముఖ్య నాయకుడు అడిగినందువల్లే చిన్న అప్పన్న ఖాతాలో డబ్బులు వేశామని ప్రశాంతిరెడ్డి చెప్పారు. మొదట్లో నెలకు 50 వేల రూపాయలు, ఆ తర్వాత 25 వేల రూపాయలు చొప్పున కొంతకాలం ఇచ్చామని ప్రశాంతి రెడ్డి వివరించారు. తాము చాలా మందికి సహాయం చేస్తామని, అందులో భాగంగానే చిన్న అప్పన్నకు కూడా ఆర్థిక సహాయం చేశామన్నారు. చిన్న అప్పన్న తమ వద్ద ఎప్పుడూ పనిచేయలేదని, ఆయన తమకు పీఏగా కూడా లేరని ప్రశాంతిరెడ్డి స్పష్టం చేశారు. అంతేకాకుండా, చిన్న అప్పన్నకు ఢిల్లీలో ఉద్యోగం ఇప్పించాలని తాము సిఫార్సు చేయలేదని కూడా ఆయన చెప్పారు. టెండర్ నిబంధనలను సులభతరం చేసినప్పుడు తాను కొనుగోళ్ల కమిటీలో సభ్యుడిగా లేనని ప్రశాంతిరెడ్డి తెలిపారుకల్తీ నెయ్యి కేసులో ఈ నెల 23న టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు, మంత్రి పార్థసారథిని సిట్ అధికారులు ప్రశ్నించారు. 2019 సెప్టెంబర్ నుంచి రెండేళ్లపాటు టీటీడీ పాలకమండలిలో సభ్యుడిగా ఉన్న పార్థసారథి.. అప్పట్లో కొనుగోళ్ల కమిటీలోనూ సభ్యుడిగా వ్యవహరించారు. కోవిడ్ మహమ్మారి ప్రారంభమైన తర్వాత, అంటే 2020 మార్చి నుంచి తాను టీటీడీ బోర్డు వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొనలేదని మంత్రి పార్థసారథి సిట్‌కు వివరించారు. కల్తీ నెయ్యి కొనుగోళ్ల గురించి తనకు ఎటువంటి సమాచారం లేదని ఆయన స్పష్టం చేశారు. అధికారులే అన్ని కొనుగోళ్లు, ఇతర వ్యవహారాలను చూసుకుంటారని, తమకు వాటిపై అవగాహన ఉండదని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది.

# ఒకే మండలంలో తహసీల్దార్ సహా 21మంది ప్రభుత్వ ఉద్యోగులకు షాక్




**అనకాపల్లి జిల్లా:** ఏపీ ప్రభుత్వం ఒకే మండలంలో పనిచేసిన అధికారులు, ఉద్యోగుల సహా 21మందిపై చర్యలకు ఆదేశించింది. 2020 సెప్టెంబర్ 2న ఏసీబీ తనిఖీలు నిర్వహించింది. అయితే విశాఖపట్నం జిల్లా (ప్రస్తుత అనకాపల్లి జిల్లా) కశింకోట మండలంలో కూడా అధికారులు దాడులు చేయగా.. లోటుపాట్లను గుర్తించారు. ప్రైవేట్ వ్యక్తిని ప్రభుత్వ అనుమతి లేకుండా కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించారని తేలింది. అంతేకాదు మరికొన్ని లోపాలను గుర్తించారు. కశింకోట మండలంలో పనిచేసిన తహసీల్దార్ సుధాకర్.. ప్రభుత్వ అనుమతి లేకుండానే ఒక ప్రైవేట్ వ్యక్తిని కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించి, వారికి నెలవారీ జీతం కూడా చెల్లించినట్లు విచారణలో తేలింది. ఇది తీవ్రమైన అవినీతి చర్యగా పరిగణించారు.డిప్యూటీ తహసీల్దార్ (డీటీ), మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు) కూడా హాజరు రిజిస్టర్ నిర్వహణలో, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీలో, మీసేవ దరఖాస్తులను సకాలంలో ప్రాసెస్ చేయడంలో విఫలమయ్యారు. వారి కార్యాలయాల్లో బీరువాలో, చేతి సంచుల్లో డబ్బుల్ని కూడా ఏసీబీ అధికారులు గుర్తించారు. పట్టాదారు పాస్‌పుస్తకాలను బాక్సుల్లో పెట్టి, వాటిని రిజిస్టర్‌లో నమోదు చేయకుండానే ఉంచడం, ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను డౌన్‌లోడ్ కూడా చేసుకోకుండానే గడువు ముగిసే సమయానికి తిరస్కరించడం వంటి నిర్లక్ష్యం బయటపడింది.ఆ జిల్లా రైతులకు అలర్ట్.. 63 గ్రామాల్లో భూముల రీసర్వే.. జనవరి 2 నుంచి ప్రారంభం..కుల ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్, పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ కోసం కూడా అధికారులు డబ్బులు వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయి. రికార్డులను కూడా సరిగా నిర్వహించలేదని గుర్తించారు. ఈ అవకతవకలపై ఆధారాలతో సహా కేసు నమోదు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో మొత్తం 21 మంది రెవెన్యూ అధికారులు ఉన్నారు. వీరిలో పదవీ విరమణ చేసిన తహసీల్దార్ కూడా ఉన్నారు. ఆధారాలతో సహా కేసు నమోదు చేయగా..రాష్ట్రంలో రెండు మున్సిపాలిటీల గ్రేడ్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరి మున్సిపాలిటీ హోదా పెంచుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న కదిరి మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్‌కు పెంచింది. గడిచిన రెండేళ్లలో మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసుకుని హోదాను పెంచుతూ నిర?యం తీసుకుంది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూర్ మున్సిపాలిటీ హోదా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 1 కు పెంచింది.2021 నుంచి వచ్చిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని హోదా పెంపుతూ నిర?యం తీసుకుంది. ఇవాల్టి నుంచే మున్సిపాలిటీ గ్రేడ్ పెంపు అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఇద్దరు ఆర్ఐలు, 14 మంది వీఆర్వోలు, సర్వేయర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్వోలు మ్యుటేషన్ దరఖాస్తుల్ని పరిశీలించకుండానే తిరస్కరించినట్లు తేలిందట.. అలాగే డబ్బులు డిమాండ్ చేసినట్లు గుర్తించారట.. డబ్బులు ఇవ్వకపోతే దరఖాస్తుల్ని తిరస్కరించారట.. ఈ క్రమంలోనే క్రమశిక్షణా చర్యలకు ఆదేశించారు.

# అయోధ్యలో ప్రాణ్ ప్రతిష్ట ద్వితీయ వార్షికోత్సవం ఆలయంపై రాజ్‌నాథ్ పతాకావిష్కరణ

అయోధ్య: అయోధ్యలోని రామాలయంలో ప్రాణ్ ప్రతిష్ట ద్వాదశి కార్యక్రమంలో భాగంగా అన్నపూర్ణ ఆలయంపై కాషాయ పతాకాన్ని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ( బుధవారంనాడు ఆవిష్కరించారు. ప్రాణ్ ప్రతిష్ట ద్వితీయ వార్షికోత్సవంలో రాజ్‌నాథ్ చీఫ్ 'యజమాన్'గా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా రాజ్‌నాథ్ వెంట హాజరయ్యారు.దీనికి ముందు రాజ్‌నాథ్ సింగ్, యోగి ఆదిత్యనాథ్ కలిసి హనుమాన్‌గర్హి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం రామాలయంలోని రామ్‌లల్లాను దర్శించి పూజల్లో పాల్గొన్నారు. ఈ వారం ప్రారంభంలో మొదలైన ప్రాణ్ ప్రతిష్ట ద్వాదశి వేడుకలు శుక్రవారం వరకూ కొనసాగుతాయి. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా 2024 జనవరి 22న జరిగింది. కోట్లాది మంది భక్తులు ఈ చారిత్రక ఘట్టాన్ని వీక్షించారు. రెండో వార్షికోత్సవం దగ్గరపడుతుండటంతో రామ్‌లల్లాను దర్శించుకునేందుకు 5 నుంచి 6 లక్షల మంది భక్తులు అయోధ్యకు వస్తారని శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు



అంచనా వేస్తోంది.అయోధ్యలో భద్రత కట్టుదిట్టవీవీఐపీ పర్యటనలను దృష్టిలో ఉంచుకుని అయోధ్యలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. స్థానిక పోలీసులు పలు అంచెల భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్యను 5 జోన్లు, 10 సెక్యూరిటీ సెక్టార్ల కింద విభజించినట్టు సిటీ ఎస్పీ ఎస్పీ త్రిపాఠి తెలిపారు. ప్రతికోటా నోడల్ ఆఫీసర్లను ఏర్పాటు చేశామని, వారు తమతమ ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని చెప్పారు. అయోధ్య వ్యాప్తంగా 3,000 మంది పోలీసులతో భద్రతావలయం ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీలు, తొమ్మిది మంది సూపరింటెండెంట్లు, సుమారు 50 మంది ఇన్‌స్పెక్టర్లు, 150 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లు, పెద్ద సంఖ్యలో కానిస్టేబుళ్లను మోహరించారు. అదనంగా 5 కంపెనీల పీఏసీ, పారామిలటరీ బలగాలను అయోధ్యలో అందుబాటులో ఉంచారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లతో నిఘాను కట్టుదిట్టం చేశారు. కీలక ప్రాంతాల్లో యాంటీ-డ్రోన్ సిస్టమ్‌లను యాక్టివేట్ చేశారు.

# కలుషిత నీరు తాగి ఎనిమిది మంది మృతి 100 మంది పరిస్థితి విషమం

మధ్యప్రదేశ్ : ఇండోర్ లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కలుషిత నీటిని తాగి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 100 మందికిపైగా ఆసుపత్రి పాలయ్యారు. భగీరత్‌పుర కాలనీలో ఈ ఘటన చోటు చేసుకుంది.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,, డిసెంబర్ 25 నుంచి 30 మధ్య ఈ మరణాలు నమోదయ్యాయి. డిసెంబర్ 25న మున్సిపల్ అధికారులు సరఫరా చేసిన కొళాయి నీటిలో ఓ విధమైన వాసన



రావడాన్ని స్థానికులు గుర్తించారు. ఆ నీటిని తాగి పలువురు అస్వస్థతకు గురవడంతో అధికారులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న అధికారులు ఆ కాలనీకి చేరుకొని నీటిని పరిశీలించారు.నమూనాలను సేకరించి పరీక్షలకు పంపారు. అస్వస్థతకు గురైన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ పరిస్థితి విషమించి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 100 మందికిపైగా ప్రజలు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, తాగునీటి పైపులైన్లలో మురుగునీరు కలవడంతోనే ఈ ఘటన చోటు స్థానిక మేయర్ తెలిపారు. ఘటనకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# 2026లోనైనా మంచి పాలన అందించండి'- కేంద్రంపై ఖర్గే వ్యంగ్యాస్త్రాలు

బెంగళూరు : కొత్త ఏడాది సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షు డు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. 2025లో బీజేపీ పాలనలో దేశం అనేక సమస్యలను ఎదుర్కొందని ఆరోపించారు. నూతన సంవత్సరంలోనైనా ప్రజలకు మంచి పాలన అందించాలని కేంద్రానికి సూచిం చారు.బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఖర్గే, " 2026లో అందరికీ మంచిగా ఉండాలి. ప్రజలంతా సుఖసం తోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. వచ్చే ఏడాదిలో ప్రభుత్వాలు నిజమైన మంచి పాలన అందించాలి" అని అన్నారు. అయితే అదే సమయంలో 2025లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ బీజేపీపై విరుచుకుపడ్డారు.నూతన సంవత్సర వేడుకల ముందు రోజు ఎక్స్ వేదికగా ఖర్గే సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. అందులో ఉపాధి హామీ, ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ఎన్నికల ప్రక్రియ, అంతర్జాతీయ వ్యవహారాలు సహా మొత్తం 14 అంశాలను ప్రస్తావిస్తూ కేంద్రాన్ని విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ 2025లో ఉద్యమించిన రెండు ప్రధాన అంశాలు- ఎంఎస్ఆర్ఈజీఏ , ఎన్నికల రోల్స్ ప్రత్యేక సవరణ విషయాలను గుర్తు చేశారు.%కోట్లాది పేదల జీవనాధారానికి దెబ్బ!దేశంలో పేదల పని చేసే హక్కును, ప్రజల ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఖర్గే ఆరోపించారు. ఎంఎస్ఆర్ఈజీఏను రద్దు చేసి కొత్త చట్టం తీసుకురావడం ద్వారా కోట్లాది పేదల జీవనాధారాన్ని దెబ్బతీశారని అన్నారు. అలాగే సరైన సన్నాహాలు లేకుండా, బూత్ లెవల్ అధికారులకు శిక్షణ ఇవ్వకుండా చేపట్టిన ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వల్ల లక్షలాది మందికి ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని విమర్శించారు.రాష్ట్రాలపై భారంజీవీల



పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వికసిత్ భారత్ %-% గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం, 2025పై కూడా ఖర్గే అభ్యంతరం తెలిపారు. ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ రోజులు 100 నుంచి 125కి పెంచినప్పటికీ, మహాత్మా గాంధీ పేరు తొలగించడం, కేంద్ర- రాష్ట్రాల మధ్య 60:40 నిధుల భాగస్వామ్యం పెట్టడం రాష్ట్రాలపై భారం పెంచుతుందని కాంగ్రెస్ వాదిస్తోంది.1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతంఆర్థిక అంశాలపై కూడా ఖర్గే తీవ్రంగా స్పందించారు. రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే చరిత్రలో తొలిసారిగా 91 మార్కును తాకిందని గుర్తు చేశారు. రూపాయిని నిలబెట్టేందుకు ఆర్బీఐ 32 బిలియన్ డాలర్లు విక్రయించినా ప్రయోజనం లేకపోయిందని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు మరింత పెరిగాయని, టాప్ 1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతం కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. యువ నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరిందని, పేపర్ లీక్ మాఫియా ఇంకా కొనసాగుతూనే ఉందని విమర్శించారు.ప్రధాని మోదీ మౌనమెందుకు?అంతర్జాతీయ అంశాలపై కూడా ప్రధాని మోదీపై ఖర్గే పరోక్షంగా వ్యంగ్యాస్త్రాలు వేశారు. భారత్- పాకిస్థాన్ ఉద్రిక్తతల సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని పలుమార్లు చెప్పారని, తాజాగా చైనా కూడా అలాంటి ప్రకటనలు చేస్తోందని గుర్తు చేశారు. ఈ విషయాలపై ప్రధాని మోదీ మౌనం పాటిస్తున్నారని విమర్శించారు.మణిపూర్ పరిస్థితి, ద్రవ్యోల్బణం, జీఎస్టీ, దళితులు, గిరిజనులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులు, దిల్లీతో పాటు ఉత్తర భారతంలో వాయు కాలుష్యం, పర్యావరణ నాశనం వంటి అంశాలను కూడా ఖర్గే తన ఎక్స్ పోస్టులో ప్రస్తావించారు. "2025లో కూడా బీజేపీ జీడీపీ, అవినీతి, చెడు పాలన దేశ ప్రజలపై భారంగా నిలిచాయి"అని వ్యాఖ్యానించారుస్పష్టమైన సంస్కరణల ఫలితం: బీజేపీఅయితే ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ స్పందించింది. భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి మాట్లాడుతూ, "భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇది నినాదాలతో కాదు, మోదీ ప్రభుత్వం చేపట్టిన స్పష్టమైన సంస్కరణల ఫలితం. కాంగ్రెస్ పాలనలో విధాన స్తబ్దత ఉంటే, మోదీ ప్రభుత్వం విధాన అమలుతో ఫలితాలు చూపింది" అని ఖర్గే ఆరోపణలను తిప్పికొట్టారు.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం. 150 కేజీల అమ్మోనియం నైట్రేట్ స్వాధీనం



రాజస్థాన్: రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ప్లోజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# సొరంగంలో రెండు లోకో రైళ్లు ఢీ- 88 మంది కార్మికులకు గాయాలు

ఉత్తరాఖండ్ : కార్మికులను తీసుకెళ్తున్న రెండు లోకో రైళ్లు సొరంగం లోపల ఢీకొన్న ఘటన ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో జరిగింది. నిర్మాణంలో ఉన్న విష్ణుగఢ్- పిపాల్‌కోటి జలవిద్యుత్ ప్రాజెక్టు లోపల జరిగిన ఆ ప్రమాదంలో 88 మంది కార్మికులు గాయపడ్డారు. దీంతో సమాచారం అందుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స



ఇప్పించారు.అధికారులు సమాచారం ప్రకారం, జిల్లాలోని పిపాల్‌కోటిలో జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. అందులో టన్నెల్ బోరింగ్ మెషిన్ సైట్‌లో మంగళవారం రాత్రి షిఫ్ట్ మార్పు సమయంలో అనుకోని ఘటన జరిగింది. కార్మికులను తీసుకెళ్తున్న రెండు లోకో రైళ్లు సొరంగం లోపల ఢీకొనడంతో పెద్ద సంఖ్యలో కార్మికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగినప్పుడు సొరంగంలో 109 మంది కార్మికులు ఉన్నారు. గాయపడిన కార్మికులు గోపేశ్వర్, పిపాల్‌కోటిలోని జిల్లా ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.ప్రమాదం తర్వాత ఘటనా స్థలంలో గందరగోళం నెలకొంది. ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, స్థానిక పరిపాలన సహాయంతో, గాయపడిన కార్మికులను అంబులెన్స్ ద్వారా గోపేశ్వర్‌లోని జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు, అక్కడ వారు చికిత్స పొందుతున్నారు. సమాచారం అందిన వెంటనే సహాయ, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సొరంగం లోపల చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయిఆస్పత్రుల్లో కార్మికులు మంచి చికిత్స అందించాలని వైద్యులకు ఆదేశంత
ఆ తర్వాత జిల్లా మేజిస్ట్రేట్ గౌరవ్ కుమార్, పోలీసు సూపరింటెండెంట్ సుర్జీత్ సింగ్ పన్వర్ గోపేశ్వర్ జిల్లా ఆసుపత్రికి చేరుకున్నారు. వారు గాయపడిన వారి పరిస్థితి గురించి ఆరా తీసి, సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు."అందుకున్న సమాచారం ప్రకారం సుమారు 100 మందిలో 88 మంది గాయపడ్డారు. వీరిలో 70 మంది గాయపడిన గోపేశ్వర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందారు. 66 మంది చికిత్స తర్వాత డిశ్చార్జ్ అయ్యారు. మిగిలిన నలుగురు కార్మికులు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పిపాల్?కోటిలోని వివేకానంద ఆసుపత్రిలో 18 మంది గాయపడ్డారు. చికిత్స తర్వాత వారు కూడా డిశ్చార్జ్ అయ్యారు. గాయపడిన వారి పరిస్థితి బాగానే ఉంది. 21 మంది పూర్తిగా సురక్షితంగా ఉన్నారు"

# దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మీరే

కోల్‌కతా: కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను దుశ్శాసనుడితో పోలుస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. దేశ హోం మంత్రిని బెదిరించడం ఏమిటని నిలదీసింది. పశ్చిమబెంగాల్‌కు దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మమతా బెనర్జీయేనని అభివర్ణించింది.ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రిని టీఎంసీ బాస్ బెదిరించారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర తప్పుపట్టారు. తాము తలుచుకుని ఉంటే మమతా బెనర్జీని ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన చోటు నుంచి బయటకు అడుగు పెట్టకుండా చేసేవాళ్లమని అన్నారు. 'ఆ పని చేయకపోవడం మీ అద ృష్టం' అని మమతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మీరు బెదిరించినది అమిత్‌షాను కాదని, ఇండియాను బెదిరించారని అన్నారు. వరుసగా మూడు కీలక ఎన్నికలను త ృణమూల్‌కు అప్పగించి ఓటమిపాలైనా ఈసారి మాత్రం బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీతో బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సంబిత్ పాత్ర ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రాజు బిస్తా మాట్లాడుతూ, హోం మంత్రి అమిత్‌షాపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం గౌరవం లేకుండా ఉన్నాయని,



ఒక ముఖ్యమంత్రి ఈ తరహాలో మాట్లాడటం సరికాదని అన్నారు. బీజేపీ కూడా ఇదే తరహా మాటలు మాట్లాడగలదని, కానీ అది తమ సిద్ధాంతం కాదని పేర్కొన్నారు. కాగా, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై అమిత్‌షా ఇంతవరకూ స్పందించలేదు. అమిత్‌షా వర్సెస్ మమతబంగ్లా సరిహద్దుల నుంచి దేశంలోనికి అక్రమ చొరబాట్లకు మమతా బెనర్జీనే కారణమంటూ అమిత్‌షా మంగళవారంనాడు తప్పుపట్టారు. చొరబాట్లదార్లను తమ ఓటు బ్యాంకుగా ఆమె మార్చుకున్నారని ఆరోపించారు, సరిహద్దు ఫెన్సింగ్‌కు భూములు అడుగుతూ తాము ఏడు లేఖలు రాసినా సీఎం స్పందించలేదన్నారు. టీఎంసీ పాలనలో హింస, అవినీతి రాజ్యమేలాయని ఆరోపించారు. చొరబాట్ల సమస్య కేవలం రాష్ట్ర సమస్య కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'బెంగాల్‌కు ఒక దుశ్శాసనుడు వచ్చారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ దుశ్శాసన, దుర్యోధనులు కనిపించడం మొదలవుతుంది. సమాచార సేకరణ కోసం దుశ్శాసనుడు వచ్చారు. ఫెన్సింగ్ కోసం మమతా బెనర్జీ భూములివ్వలేదని ఇవాళ వాళ్లు చెబుతున్నారు. నేను భూములు ఇవ్వకపోతే ఏమి జరిగి ఉండేది? పేట్రాపోల్‌లో భూములు ఇచ్చింది ఎవరు? అండాల్‌లో భూములు ఎవరిచ్చారు?' అని మమతాబెనర్జీ ప్రశ్నించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎస్ఐఆర్ పేరుతో ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారని బీజేపీని తప్పుపట్టారు.

# అతడిని నేను చంపలేదు వీడియో విడుదల చేసిన హాదీ హత్యకేసు నిందితుడు

బంగ్లాదేశ్ : డిసెంబర్ 12వ తేదీన హాదీపై దాడి జరిగిన తర్వాత ఫైసల్, ఆలంగీర్ షేక్ వంటి నిందితులు దేశం దాటి మేఘాలయ గుండా భారత్‌లోకి ప్రవేశించి అక్కడే తలదాచుకుంటున్నారంటూ ఢాకా పోలీసులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను తాజాగా ఓ వీడియో విడుదల చేసి ఫైసల్ ఖండించాడు.భారతదేశ వ్యతిరేకి, బంగ్లాదేశ్ విద్యార్థి నేత ఒస్మాన్ హాదీ హత్య కేసు ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చకు దారితీస్తోంది. హాదీ హత్యకేసు నిందితుడు ప్రస్తుతం భారత్‌లోనే తలదాచుకుంటున్నాడని బంగ్లా నేతలు, పోలీసులు ఆరోపిస్తున్నారు. అయితే అవన్నీ అవాస్తవాలని హాదీ హత్యకేసు నిందితుడు ఫైసల్ కరీమ్ మసూద్ తేల్చి చెప్పాడు. తాజాగా ఫైసల్ ఓ వీడియోను విడుదల చేసి తాను దుబాయ్‌లో ఉన్నట్టు పేర్కొన్నాడు'హాదీతో నాకు కేవలం వ్యాపార సంబంధాలు మాత్రమే ఉన్నాయి. ప్రభుత్వ కాంట్రాక్టుల కోసమే నేను అతడికి రాజకీయ విరాళాలు ఇచ్చాను. అతడిని చంపాల్సిన అవసరం



నాకు లేదు. ఈ కేసులో నన్ను ఇరికించాలని చూస్తున్నారు. అందుకే ప్రాణభయంతో దుబాయ్‌కు పారిపోయి వచ్చా. ఈ హత్య వెనుక జమాతే ఇస్లామీ పార్టీకి చెందిన విద్యార్థి విభాగం హస్తం ఉంది%-% అని ఫైసల్ కరీమ్ తేల్చి చెప్పాడు డిసెంబర్ 12వ తేదీన హాదీపై దాడి జరిగిన తర్వాత ఫైసల్, ఆలంగీర్ షేక్ వంటి నిందితులు దేశం దాటి పారిపోయారని బంగ్లా పోలీసులు గుర్తించారు . మేఘాలయ గుండా భారత్‌లోకి ప్రవేశించి అక్కడే తలదాచుకుంటున్నారంటూ ఢాకా పోలీసులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను భారత భద్రతా దళాలు, మేఘాలయ పోలీసులు తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ సరిహద్దు దాటి ఎవరూ భారత్‌లోకి రాలేదని, బంగ్లాదేశ్ పోలీసులు ప్రజలను తప్పుదారి పట్టించేందుకే నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

# రూ.5 కోట్లకుపైగా డబ్బు, రూ.8.8 కోట్ల విలువైన బంగారం, వజ్రాలు.

న్యూఢిల్లీ: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు ఒక ఇంటిపై రైడ్ చేశారు. కుప్పలుగా ఉన్న కోట్లాది డబ్బు, సూట్‌కేస్ నిండా ఉన్న కోట్ల విలువైన బంగారం, వజ్రాలు చూసి షాకయ్యారు. వీటితో పాటు బ్యాగు నిండా ఉన్న రూ.35 కోట్ల విలువైన ఆస్తి పత్రాలు, బ్యాంకుల చెక్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. లగ్జరీ కార్లు, ప్రైవేట్ జెట్‌లతో తన సంపన్న జీవనశైలిని సోషల్ మీడియాలో ప్రదర్శించే రావు ఇంద్రజీత్ సింగ్ యాదవ్‌పై ఈడీ, హర్యానా పోలీసులు నిఘా పెట్టారు. ఆయన అక్రమాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీ, గురుగ్రామ్, రోహతక్‌లోని పలు ప్రాంతాల్లో సోదా చేస్తున్నారు.కాగా, రావు ఇంద్రజీత్ యాదవ్ సహచరుడైన అమన్ కుమార్‌కు చెందిన ఢిల్లీలోని సర్వప్రియ విహార్‌లో ఉన్న ఇంటిపై ఈడీ అధికారులు రైడ్ చేశారు. బెడ్ కింద కుప్పలుగా ఉన్న డబ్బు, నగలు చూసి షాక్ అయ్యారు. బ్యాంకు అధికారులను రప్పించారు, కౌంటింగ్ మెషిన్లతో ఆ డబ్బును లెక్కించగా రూ.5 కోట్లుగా తేలింది.

# ఆందోళనకరంగా డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు !

మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్ట్‌లు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు. కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో కృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా..మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది.లో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిప్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఏపీలో సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మళ్ళపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టీవీలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా




ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురదృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్లు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడికక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన అల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు. అలాగే పలుమార్లు పలురకాలుగా హెచ్చరికలు చేస్తున్నా ఆన్‌లైన్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో ప్రజలు ముందుగా చైతన్యం కావాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

# అమరావతికి భూములిచ్చిన రైతుల్లో ఆందోళన

## • కొత్తగా మళ్లీ ల్యాండ్ పూలింగ్‌కు రంగం సిద్ధం

**అమరావతి,డిసెంబర్31:** అమరావతి రైతుల ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. త్రిసభ్య కమిటీ తరచూ సమావేశం అవుతున్నా వారి సమస్యలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లను, నష్టపరిహారం విషయంలో మాటలతో సరిపెడు తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పాత వ్యవహారాలనే పక్కన పెట్టి కొత్తగా మళ్లీ పూలింగ్ చేపట్టే పనిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలో రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది



కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించ నున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎన్‌డిసిలకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యండ్రాయి, కర్లపూడి-లేమ్మలెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే ప్రభుత్వం చెప్పినట్లుగా క్షేత్రస్థాయిలో జరగడం లేదన్న ఆరోపణలను మంత్రి నారాయణ పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి పెమ్మసాని కూడా రైతుల ప్లాట్ల సమస్యలను పట్టించుకోవాలని కోరుతున్నారు.

# ఆగని యూరియా కష్టాలు



## • చల్లటి చలిలో క్యూలైన్లు

**వరంగల్,డిసెంబర్31:**యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు వద్దా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్ పాలనలో నిరంతరం నిల్వ చేసే బఫర్ స్టాక్ 3.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండేది. కానీ యూరియా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చావు తెలివితేటలను ప్రదర్శించింది. యూరియా నిల్వలను బస్తాల లెక్కలో 47,68,000 బస్తాలు ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అంటే అంతా కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అవుతుంది. ఈ లెక్కన రాష్ట్రంలో 12,700 గ్రామాలకు గానూ ఒక్కో గ్రామానికి అందుబాటులో ఉన్నది 376 యూరియా బస్తాలు మాత్రమే. ఇంతలా యూరియా కొరత ఉండటం కారణంగా రైతులు చలికి వణుకుతూ రైతు వేదికలు, సహకర సంఘాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి వచ్చింది.

# యూట్యూబర్ అన్వేష్‌పై పోలీస్ కేసు



## హైదరాబాద్ ,ఖమ్మంలో కేసులు నమోదు

**హైదరాబాద్,డిసెంబర్31:**యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదైంది. ఇటీవల సోషల్ మీడియాలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ సినీనటి కరాటే కళ్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభ్యంతర కంటెంట్ ప్రచారం చేశారని అందులో పేర్కొన్నారు. దీంతో అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురంహవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల అసభ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్‌లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు. దేవీ దేవతలను యూట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఖమ్మం అర్బన్ పోలీసులు వెల్లడించారు.

# ఎండాకాలంలో వేడిని తగ్గించి షుగర్, బీపిలను కంట్రోల్ చేసే పెసలు, ఎలా తినాలంటే

ఎండాకాలం వచ్చిందంటే చాలు పెసరపప్పు, పెసరపప్పు చారు, పెసరెట్టు ఇలా చాలా రకాలుగా పెసలని వాడతారు. దీనికి కారణం వీటిలోని గుణాల కారణంగా వీటిని తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. వీటిని మనం తినడం వల్ల ఎండాకాలంలో వచ్చే వేడిని తగ్గించుకోవచ్చు. దీనికోసం పెసలని ఎలా అయినా తినొచ్చు. అయితే, ముఖ్యంగా వీటిని ఉడికించి తింటే మరికొన్ని అద్భుత లాభాలు న్నాయి. పెసలని ప్లాంట్ బేస్డ్ ప్రోటీని చెప్పొచ్చు. ఇందులో ఎన్నో అమైనో యాసిడ్స్ ఉంటాయి. వీటిలోని ప్రోటీన్స్, విటమిన్స్ ఎ, సిలు, బాడీలో ఇమ్యూనిటీని పెంచుతాయి. అంతేకాకుండా ఇందులో ఐరన్, వీటితో పాటు జింక్ కూడా ఉంటుంది. ఇన్ని లాభాలున్న ఈ పెసలని ఉడికించి ఉదయాన్నే తింటే చాలా లాభాలు ఉంటాయి.



**హైబిపి తగ్గేందుకు**

హైబీపి ఉన్నవారికి పెసలు చాలా మంచివి. రెగ్యులర్‌గా పెసలని ఏదో రకంగా తీసుకుంటే బ్లడ్ ప్రెజర్ కంట్రోల్‌లో ఉంటుంది. ఇందులోని విటమిన్స్ హార్మోన్స్‌ని ప్రేరేపిస్తాయి. దీంతో ఎదిగే పిల్లలకి ఇది మంచి ఆహారమని చెప్పొచ్చు. ఆరోగ్యానికే కాదండి అందానికి కూడా చాలా బాగా పనిచేస్తాయి. పెసల్ని రెగ్యులర్‌గా తింటే యవ్వనంగా కనిపిస్తారు. ఇందులోని కాపర్ చర్మంపై ముడతల్ని తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్‌ని నుంచి స్కిన్ డ్యామేజ్ రాకుండా హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, కొల్లాజెన్ ప్రొడక్షన్‌ని పెంచిస్తాయి.

**రక్తప్రసరణకి**

పెసలలో ఎక్కువగా ఐరన్ ఉంటుంది. వీటిని తినడం వల్ల రక్తం పెరిగి రక్త సరఫరా సరిగా ఉంటుంది. అంతేకాకుండా ఇందులోని ఐరన్ శరీరంలోని అవయవాలకి ఆక్సీజన్‌ని సమృద్ధిగా అందిస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా పెసలని డైట్‌లో యాడ్ చేసుకోవడం మంచిది.

**షుగర్ కంట్రోల్ అయ్యేందుకు**

పెసలలో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల బాడీ ఇన్సులిన్‌ని తగ్గిస్తుంది. అదే విధంగా బ్లడ్ గ్లూకోజ్, ఫ్యాట్ లెవల్స్‌ని కూడా తగ్గిస్తుంది. ఈ కారణం వల్లే బరువు కూడా ఈజీగా తగ్గుతారు. షుగర్ వంటి సమస్యలతో బాధపడేవారు రెగ్యులర్‌గా పెసలని వారి డైట్‌లో యాడ్ చేసుకోండి.

**జీర్ణ వ్యవస్థకి**

పెసలలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. జీర్ణ వ్యవస్థ హెల్దీగా మారుతుంది. మలబద్ధకంగా, అజీర్ణం, బ్లోటింగ్ వంటిసమస్యలన్నీ తగ్గుతాయి. దీనికోసం రెగ్యులర్‌గా పెసలని తీసుకోవాలి. అంతేకాకుండా, పెసలని తినడం వల్ల బ్రెయిన్ హెల్దీగా మారుతుంది. న్యూరల్ హెల్త్ మెరుగ్గా మారుతుంది.

**మజిల్స్ పెరిగేందుకు**

జిమ్ చేసేవారు మజిల్స్ పెరగాలని చాలా కసరత్తులు చేస్తారు. రకరకాల ఫుడ్స్ తీసుకుంటారు. ఎన్నెన్నో ఎక్సర్‌సైజెస్ చేస్తారు. ప్రోటీన్ షేక్స్ వంటివి తీసుకుంటారు. వాటి బదులు పెసలని హ్యాపీగా తీసుకోవచ్చు. దీని వల్ల కూడా మజిల్స్ పెరుగుతాయి. జిమ్ చేసేవారు మాత్రమే కాదు, మజిల్స్, మజిల్ పవర్ పెంచుకోవాలనుకునేవారు ఈ పెసలని రెగ్యులర్‌గా వారి డైట్‌లో చేర్చుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి. దీంతో పాటు ఇందులో కాల్షియం ఉంటుంది. దీంతో ఎముకలు కూడా బలంగా మారతాయి.

**ఎలా తినాలంటే**

ఉదయాన్నే హెల్దీ బ్రేక్‌ఫాస్ట్ తినడం చాలా మంచిది. వీటిని తినడం వల్ల మనకి ఎన్నో పోషకాలు అందుతాయి. పెసలని మనం మొలకల్లా చేసి తినొచ్చు. లేదా మనం ఉడికించి తినొచ్చు. దీని వల్ల మంచి ప్రోటీన్, ఫైబర్ బాడీకి అందుతుంది. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. పైగా, ప్రోటీన్, ఫైబర్ బాడీకి అందాల్సిన పోషకాలు. దీని వల్ల చాలానే లాభాలు ఉంటా యి. అయితే, మనం పచ్చి మొలకల బదులు వీటిని ఉడికించి తింటే ఫుడ్ పాయిజ నింగ్ వంటి సమస్యలు అయ్యే అవకాశం తక్కు వగా ఉంటుంది. వీటిని చక్కగా మనం రోజూ డైట్‌లో యాడ్ చేసుకోవచ్చు. పెసరపప్పు చారు, పెసరపప్పు పులగం, పెసరపప్పు హల్వా, పెస రపప్పు పొంగల్ అట్టో ఇలా చాలా రకాలుగా చేయొచ్చు.

# బాడీలోని యూరిక్ యాసిడ్ లెవల్స్ తగ్గేందుకు ఏం తినాలి, ఏం తినకూడదు, లిస్ట్ ఇదే

ఏ సమస్య అయినా మనం తీసుకునే ఫుడ్‌తోనే పెరుగుతుంది. తగ్గుతుంది. అందుకే, సమస్యని తగ్గించేందుకు సరైన ఫుడ్స్ తీసుకోవాలి. అలానే యూరిక్ యాసిడ్ కూడా. మనం సాధారణంగా తీసుకునే ఆహారంలోని ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నమై యూరిక్ యాసిడ్‌గా ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన యూరిక్ యాసిడ్ ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతుందని, కానీ, కొన్నిసార్లు యూరిక్ యాసిడ్ ఎక్కువగా విడుదలై మూత్రం ద్వారా వెళ్లనప్పుడే సమస్య వస్తుంది. బయటికి వెళ్లని యూరిక్ యాసిడ్ రక్తంలోకి వెళ్తుంది. ఇలా రక్తంలోకి చేరిన యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోయి హైపర్ యూరిసిమియాకి దారి తీస్తుంది. అధిక బరువు ఉన్నవారికి ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. బాడీలో యూరిక్ యాసిడ్ పెరగడం అంత మంచిది కాదు. అందుకే, దీనిని తగ్గించుకోవాలి. దీనికోసం ఏం తినాలి, ఏం తినకూడదో తెలుసుకోండి.




**యూరిక్ యాసిడ్ పెరిగితే**

బాడీలో యూరిక్ యాసిడ్ పెరిగితే అది కిడ్నీలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తుంది. దీంతో మూత్ర విసర్జనలో సమస్యలు ఏర్పడి హైబీపి, కీళ్ల నొప్పులు, వాపు వంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్య పెరిగి నడవడానికి కూడా కొన్నిసార్లు ఇబ్బందులు వస్తాయి. రక్తంలో యూరిక్ ఆమ్లం పెరిగితే హైపర్ యూరిసిమియాగా మారుతుంది. దీంతో మన కాలి బొటనవేలు దగ్గర యూరిక్ యాసిడ్స్ పేరుకుపోయి కాలి వేలు వస్తుంది. దీనినే గౌట్ అంటారు. ఇది ముదరితే గౌట్ ఆర్థరైటిస్‌గా మారుతుంది. దీంతో ఆ ప్రాంతంలో నొప్పి ఎక్కువగా ఉంటుంది. అందుకే, ప్యూరిన్ ఎక్కువగా ఉండే ఫుడ్స్‌ని తగ్గించాలి. ఇవే కాకుండా, గౌట్‌ని తగ్గించే ఆహార పదార్థాలు కొన్ని ఆహారాల్లో ఉంటాయి. అలానే సమస్యని పెంచే ఫుడ్స్ కూడా ఉంటాయి. వీటి గురించి సమస్య ఉన్నవారు తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నప్పుడు తీసుకోకూడని ఫుడ్స్**

రెడ్ మీట్,సీ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, బఠానీలుజి, బచ్చలికూరజి, పల్లీలుజి, ఎండుద్రాక్ష, కూల్ డ్రింక్స్, ఆల్కహాల్, షుగర్ ఫుడ్స్, బేవరేజెసజి.

**యూరిక్ యాసిడ్ ఉన్నప్పుడు ఏం తినాలి**

విటమిన్ సి ఫుడ్స్, సీజనల్ ఫ్రూట్స్,పాలకూరజి పాలు, డెయిరీ ప్రోడక్ట్స్ అన్ని రకాల బెర్రీస్ రేగిపండ్లు, నేరేడు పండ్లు, చెర్రీస్‌జి

**ఒమేగా ఫ్యాటీ యాసిడ్ ఎక్కువగా ఉన్న ఫుడ్ మీల్ మేకర్, సోయా ప్రొడక్ట్స్**

గ్రీన్ టీ, బార్లీ నీరు, ఎక్కువగా నీరు, కాఫీజి బ్లాక్ కాఫీ

**తగ్గేందుకు ఏం చేయాలి**

హెల్దీ వెయిట్ ఉండేలా చూసుకోండి. మంచి డైట్ ఫాలో అవ్వండి.ప్యూరిన్ ఫుడ్స్ తీసుకోవద్దుహెల్దీ ఫుడ్స్ కూడా మితంగానే తీసుకోవాలి.

**బరువు తగ్గడం**

బరువు ఎక్కువగా ఉంటే గౌట్ ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి, బరువు తగ్గండి. కేలరీలని తగ్గించండి. బరువు తగ్గితే యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో కీళ్లపై కూడా ఒత్తిడి తగ్గుతుంది. నీరు ఎక్కువగా తాగాలి. ఎంత హైడ్రేట్‌గా ఉంటే అంత మంచిది. ప్రోటీన్ ఫుడ్స్ తీసుకోవాలి. లోఫ్యాట్ మిల్క్ పప్పుల వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

# పింక్ కలర్ జామ పండ్లు మీకు కనిపించాయా.. అయితే విడిచిపెట్టకుండా తినండి.. ఎందుకంటే..?

జామ పండ్లు ప్రస్తుతం మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తున్నాయి. జామ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటిల్లో రెండు రకాల పండ్లు ఉంటాయనే విషయం తెలిసిందే. జామ పండ్లు ప్రస్తుతం మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తున్నాయి. జామ పండను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటిల్లో రెండు రకాల పండ్లు ఉంటాయనే విషయం తెలిసిందే. తెలుపు రంగు పండ్లను మనం ఎక్కువగా చూస్తుంటాం, అలాగే పింక్ రంగులో ఉండే జామ పండ్లు కూడా మనకు దర్శనమిస్తుంటాయి. అయితే పింక్ కలర్ జామ పండ్లను సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు. ఎందుకంటే ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటిన్, యాంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే అవి పింక్ రంగులో ఉంటాయి. ఈ క్రమంలోనే పింక్ రంగు జామ పండ్లను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే ఈ పండ్లలో పొటాషియం, పెక్టిన్ కూడా ఎక్కువగానే ఉంటాయి. 100 గ్రాముల పింక్ కలర్ జామ పండ్లను తింటే 20 శాతం ఫైబర్ లభిస్తుంది. అలాగే విటమిన్లు ఎ, బి1 (థయామిన్), బి2 (రైబో ఫ్లేవిన్), బి3 (నియాసిన్), విటమిన్ ఇ కూడా ఈ పండ్లను తినడం వల్ల మనకు లభిస్తాయి. కనుక పింక్ కలర్ జామ పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. పింక్ కలర్ జామ పండ్లలో ఫైబర్, పెక్టిన్ అధికంగా ఉండడం వల్ల ఈ పండ్లను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. 100 గ్రాముల జామ పండ్లను తింటే 228 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా చేస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మనల్ని రోగాల బారి నుంచి రక్షిస్తుంది. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటిన్, యాంథో సయనిన్స్, లైకోపీన్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. దీంతో శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. వీటి వల్ల చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా అడ్డుకోవచ్చు. దీంతో చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా కనిపిస్తుంది. యవ్వనంగా మారుతారు.



**అధిక బరువు తగ్గేందుకు..**

పింక్ కలర్ జామ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే ఈ పండ్లలో ఫైబర్, నీరు ఎక్కువగా ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు పింక్ కలర్ జామ పండ్లను కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే ఈ పండ్లను తింటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఈ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది కనుక రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ లో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పింక్ కలర్ జామ పండ్లతో మనం అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఇవి మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా తినండి.

# రోజూ మీరు చేసే ఈ తప్పులే మీకు త్వరగా వృద్ధాప్యం వచ్చేలా చేస్తాయని మీకు తెలుసా..?

రోజూ మీరు చేసే ఈ తప్పులే మీకు త్వరగా వృద్ధాప్యం వచ్చేలా చేస్తాయని మీకు తెలుసా..? వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. ముఖంపై ఎక్కువగా ముడతలు వస్తుంటాయి. దీంతో చాలా మంది హైరానా పడుతుంటారు. త్వరగా వయస్సు వచ్చేసిందని ఫీలవుతుంటారు. వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. ముఖంపై ఎక్కువగా ముడతలు వస్తుంటాయి. దీంతో చాలా మంది హైరానా పడుతుంటారు. త్వరగా వయస్సు వచ్చేసిందని ఫీలవుతుంటారు. 50 ఏళ్లు నిండితే చర్మం ముడతలు పడితే ఫర్వాలేదు. కానీ కొందరికి చిన్న వయస్సులోనే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. అయితే నిజానికి మనం రోజూ పాటించే జీవనశైలి, తీసుకునే ఆహారాలే మనకు ఇలాంటి సమస్యలను తెచ్చి పెడతాయి. ముఖ్యంగా మనం రోజూ చేసే కొన్ని రకాల పనుల వల్లే మనకు త్వరగా వృద్ధాప్య ఛాయలు వస్తాయి. అయితే ఎందుకు ఇలా జరుగుందో తెలుసుకుంటే ముందుగానే సమస్యను నివారించవచ్చు. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా చూసుకోవచ్చు.



**ఒత్తిడి..**

ప్రస్తుతం చాలా మంది నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. మనకు వస్తున్న అనేక ఆరోగ్య సమస్యలకు మూల కారణం ఒత్తిడే అని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడి అధికంగా ఉంటే శరీరంలో కార్టిసోల్ అనే హార్మోన్ లెవల్స్ పెరిగిపోతాయి. ఇది మన ఆరోగ్యంపై నెగెటివ్‌గా ప్రభావం చూపే హార్మోన్. దీంతో వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయి. కనుక ఒత్తిడి లేని జీవితం గడపాలి. అందుకుగాను యోగా, మెడిటేషన్ చేయాలి. రోజూ పచ్చని ప్రకృతిలో కాసేపు గడపాలి. మీకు ఇష్టమైన సంగీతం కాసేపు వినాలి. పుస్తక పఠనం చేయవచ్చు. ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే సరదాగా వారితో కాసేపు ఆడుకోండి. మీ ఒత్తిడి మొత్తం మటుమాయం అవుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా చేయవచ్చు.

**నెగెటివ్ ఆలోచనలు..**

కొందరికి ఎల్లప్పుడూ నెగెటివ్ ఆలోచనలే అధికంగా వస్తుంటాయి. రోజూ అన్ని విషయాల్లోనూ నెగెటివ్ ఆలోచనలే చేస్తుంటారు. ఏ పని చేసినా అందులో పాజిటివ్ కోణాన్ని వెదకరు. నెగెటివ్ ఆలోచననే చేస్తారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. తీవ్ర ప్రభావం చూపిస్తుంది. మీరు ఏ పని చేస్తున్నా రిజల్ట్ పాజిటివ్‌గానే వస్తుందని ఫిక్స్ అవ్వాలి. పాజిటివ్ దృక్పథంతోనే ఉండాలి. దీంతో ఆరోగ్యం మెరుగు పడుతుంది. మీరు ఎంత ఎక్కువ నెగెటివ్ ఆలోచనలు చేస్తే మీకు అంత త్వరగా వృద్ధాప్య చాయలు వస్తాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎల్లప్పుడూ పాజిటివ్ ఆలోచనలే చేయాలి. అలాగే రోజూ కనీసం 7 నుంచి 8 గంటలు నిద్ర పోయేలా ప్లాన్ చేసుకోవాలి. నిద్ర సరిగ్గా లేకపోయినా కూడా త్వరగా వృద్ధాప్య ఛాయలు వస్తాయి. రాత్రి పూట పాలలో తేనె కలిపి తాగినా లేదా పడుకునే ముందు కాసేపు పుస్తకాలను చదివినా ఫలితం ఉంటుంది. చక్కగా నిద్ర పడుతుంది. సరిగ్గా నిద్రపోతే మీ వయస్సును వెనక్కి మళ్లించవచ్చు.

**ఆహారం, ఇతర అంశాలు..**

రోజంతా ఎండలో తిరిగినా కూడా చర్మానికి మంచిది కాదు. రోజుకు కనీసం 20 నిమిషాలు విటమిన్ డి కోసం సూర్యరశ్మిలో ఉండవచ్చు. కానీ అంతకు మించి ఎండలో తిరగరాదు. దీని వల్ల చర్మం త్వరగా ముడతలు పడుతుంది. వృద్ధాప్య ఛాయలు వచ్చేస్తాయి. అలాగే ధూమ పానం మానేయాలి. ఇది కూడా త్వరగా వృద్ధా ప్యం వచ్చేలా చేస్తుంది. జంక్ ఫుడ్, నూనె పదార్థాలు కొవ్వు ఆహారం అతిగా తింటున్నా కూడా త్వరగా వృద్ధాప్య చాయలు వస్తాయి. ఇవి చర్మాన్ని త్వరగా నాశనం చేస్తాయి. దీంతో త్వరగా వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. కాబట్టి ఈ ఆహారాలను మానేయాలి. అలాగే మద్యం సేవించ కూడదు. రోజుకు తగినన్ని నీళ్లను కూడా తాగా లి. ఈ విధమైన సూచనలు పాటిస్తే మీ చర్మం పై వచ్చే ముడతలను పోగొట్టవచ్చు. మీ వయస్సును వెనక్కి మళ్లించి యవ్వనంగా కనిపించవచ్చు. వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకోవచ్చు.

# బ్లాక్ సీడ్స్ అందించే ఆరోగ్య ప్రయోజనాల గురించి మీకు తెలుసా..? తెలిస్తే ఇప్పుడే తీసుకుంటారు..!

మీకందరికీ కాలోంజీ విత్తనాల గురించి తెలిసే ఉంటుంది. వీటినే ఆంగ్లంలో బ్లాక్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. వీటిని చాలా మంది సహజంగానే ఉపయోగించరు. అందువల్ల ఈ విత్తనాల గురించి చాలా మందికి తెలియదు. మీకందరికీ కాలోంజీ విత్తనాల గురించి తెలిసే ఉంటుంది. వీటినే ఆంగ్లంలో బ్లాక్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. వీటిని చాలా మంది సహజంగానే ఉపయోగించరు. అందువల్ల ఈ విత్తనాల గురించి చాలా మందికి తెలియదు. ఈ విత్తనాలను ఆయుర్వేదంలో ఎంతో పురాతన కాలం నుంచే ఔషధాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ విత్తనాల నుంచి నూనెను తీస్తారు. కాలోంజీ విత్తనాలను రోజూ నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా ఈ విత్తనాలను పొడిగా చేసి మనం తినే ఆహారాలపై చల్లి తీసుకోవచ్చు. ఈ క్రమంలో బ్లాక్ సీడ్స్ వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతా యని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బ్లాక్ సీడ్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలని వారు సూచిస్తున్నారు.



**శిరోజాలు, చర్మ సంరక్షణకు..**

బ్లాక్ సీడ్స్ లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ విత్తనాల్లో విటమిన్లు ఎ, బి12, నియాసిన్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. జుట్టు రాలే సమస్య ఉన్నవారు బ్లాక్ సీడ్స్‌ను వాడుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ విత్తనాలను పొడిగా చేసి నేరుగా జుట్టుకు లేదా చర్మానికి అప్లై చేయవచ్చు. దీని వల్ల శిరోజాలు, చర్మం సంరక్షించబడతాయి. జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి.

**ఒత్తిడి, ఆందోళనకు..**

బ్లాక్ సీడ్స్‌లో అనేక రకాల సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మన మూడ్‌ను మారుస్తాయి. మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. తీవ్రమైన ఒత్తిడితో సతమతం అవుతున్న వారు బ్లాక్ సీడ్స్‌ను వాడితే ఫలితం ఉంటుంది. రాత్రి పూట నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బ్లాక్ సీడ్స్ ఎంతో మేలు చేస్తాయి. ఈ విత్తనాలను తీసుకోవడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**శ్వాసకోశ సమస్యలకు..**

బ్లాక్ సీడ్స్‌ను తీసుకోవడం వల్ల శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా అలర్జీలు, ఆస్తమా వంటివి ఉన్నవారికి మేలు జరుగుతుంది. బ్లాక్ సీడ్స్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శ్వాస కోశ వ్యవస్థను ప్రశాంత పరుస్తాయి. దీంతో శ్వాస సరిగ్గా లభిస్తుంది. దగ్గు, జలుబు నుంచి సైతం ఉపశమనం పొందవచ్చు. బ్లాక్ సీడ్స్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. బ్లాక్ సీడ్స్‌లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు మెటబాలిక్ సింట్రోమ్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు వంటి సమస్యలను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి.

# శత్రువులను ఓడించేందుకు చాణక్యుడు ఏం చెప్పాడో తెలుసా..?

జీవితంలో విజయానికి స్నేహితులే కాదు, శత్రువులు కూడా అవసరమేనని చాణక్యుడు చెబుతాడు. మన ఎదుగుదలకు, బలంగా మారేందుకు శత్రువుల వ్యూహాలు కూడా ఒక మార్గం చూపుతాయి. శత్రువులను ఎలా గుర్తించాలి..? వారిని ఎలా ఎదుర్కోవాలి..? ఈ విషయాల్లో చాణక్యుడి నిబంధనలను అనుసరించడం వల్ల విజయం సాధించవచ్చు. చాణక్యుడి నిబంధనల ప్రకారం జీవితంలో ముందుకు సాగేందుకు స్నేహితులు ఎంత ముఖ్యమో శత్రువులు కూడా అంతే అవసరం. ఎందుకంటే మన శత్రువులే మన విజయానికి కారణమవుతారు. జీవితంలో శత్రువులను ఎదుర్కోవడం అంత సులభం కాదు. కొన్నిసార్లు మన శత్రువులను మనం గుర్తించలేము. కానీ కంటికి కనిపించని శత్రువు కూడా మనకు కష్టాలు, దురదృష్టం తెచ్చిపెట్టగలడు మనకు తెలియకుండానే కొందరు మనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుంటారు. వాళ్లు మనకు ప్రత్యక్షంగా ఎదురు కాకుండా.. స్నేహపూర్వకంగా నటిస్తూ, మనకు సహాయం చేస్తునట్లు నటిస్తారు. ఇలాంటి వారు మంచి పేరు కోల్పోయిన శత్రువులకన్నా ఇంకా ప్రమాదకరమైనవారు. ఇలాంటి వారిని గుర్తించి వారిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోవాలి. శత్రువులకు ప్రతిఘటనగా మనస్సు మీద ఆధిపత్యం కలిగి ఉండటమే మొదటి పద్ధతి.



చాణక్యుడి మాటల్లో శత్రువులను శక్తితో అదుపులో పెట్టకూడదు. వారికి మనసులో స్థానం సంపాదించాలి. ఎంత బలంగా ఉన్నా శత్రువుల బలహీనతలను అర్థం చేసుకుని వారి మనస్సులోకి ప్రవేశించాలి. శత్రువుల మనస్సును అర్థం చేసుకున్నవారు విజయానికి అడ్డుగా ఉన్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు కనుగొంటారు. ఇది విజయానికి దారి తీస్తుంది. శత్రువుతో వాదనకు దిగకుండా ఉండటం మంచిదని చాణక్యుడు చెబుతాడు. వాదనలోకి దిగే ముందు, ఆ వాదన వల్ల కలిగే మంచి-చెడులను ఆలోచించాలి. వీటన్నిటికంటే ముఖ్యమైన విషయం.. మన శత్రువులతో కూడా సహనంతో, స్పష్టంగా మాట్లాడటం. మాటలే యుద్ధంలో ముఖ్యమైన ఆయుధాలు. వారిని అవమానించడం లేదా నిందించడం వల్ల మాత్రమే ప్రతిఘటన పెరుగుతుంది. కాబట్టి వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి, పరస్పరంగా అర్థం చేసుకునేలా చూడాలి. శత్రువులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి వ్యూహాలు వేస్తున్నారో తెలుసుకోవడం అత్యంత ముఖ్యమైన పద్ధతిగా చాణక్యుడు చెబుతాడు. శత్రువులు తమ లక్ష్యాన్ని సాధించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో మనకు అవగాహన ఉంటే వారు ఏం చేయబోతున్నారో ముందుగానే అంచనా వేయగలుగుతాము. శత్రువులను ఎదుర్కోవడంలో విజయవంతం కావాలంటే మన మాటలు కంటే మన చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మన అనుభవాలను , రహస్యాలను సన్నిహితులకి మాత్రమే చెప్పాలి.

# శ్రీలంకను వైట్ వాష్ చేసిన టీమిండియా






శ్రీలంక మహిళల జట్టుతో జరిగిన ఐదవ టీ20 మ్యాచ్‌లోనూ భారత్ ఘన విజయం సాధించింది. తిరువనంతపురంలోని గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఈ ఉత్కంఠ పోరులో.. భారత మహిళల జట్టు 15 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది. ఈ విజయంతో సిరీస్‌ను భారత్ 5-0తో ముగించింది. తద్వారా లంకను వైట్ వాష్ చేసింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకోవడంతో భారత్ మొదట బ్యాటింగ్‌కి దిగింది. నిరీ?త 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (68బీ 43 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) సూపర్ ఇన్నింగ్స్ ఆడగా.. ఆమెకు తోడుగా అమన్‌జోత్ కౌర్ (21) నిలకడగా ఆడింది. ఇక ఇన్నింగ్స్ చివర్లో అరుంధతి రెడ్డి (27 నాటౌట్‌బీ 11 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఆ తర్వాత 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ చమరి ఆటపట్టు (2) త్వరగానే పెవిలియన్ చేరింది. అయితే హసిని పెరీరా (65బీ 42 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్), ఇమేషా దులారి (50బీ 39 బంతుల్లో 8 ఫోర్లు) రెండో వికెట్‌కు 79 పరుగులు జోడించి భారత్‌ను భయపెట్టారు. వీరిద్దరూ అర్ధసెంచరీలతో రాణించినా.. కీలక సమయంలో భారత బౌలర్లు పుంజుకున్నారు. వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ శ్రీలంక ఇన్నింగ్స్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. నిరీ?త 20 ఓవర్లలో శ్రీలంక 7 వికెట్లు కోల్పోయి 160 పరుగులే చేయగలిగింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ, అరుంధతి రెడ్డి, స్నేహ రాణా, వైష?వి శర్మ, శ్రీ చరణి, అమన్‌జోత్ కౌర్ తలో వికెట్ తీసి సమిష్టిగా రాణించారు. ఈ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో శ్రీలంక జట్టు ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేకపోయింది. ఆడిన అన్ని మ్యాచ్ ల్లోనూ హర్మన్ ప్రీత్ సేన పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది.

# 2026లో భారత జట్టు చాలా బిజీ షెడ్యూల్

భారత పురుషుల క్రికెట్ జట్టు షెడ్యూల్ 2026లో చాలా బిజీగా ఉండబోతోంది. వచ్చే ఏడాది క్యాలెండర్‌లో ప్రతిష్టాత్మక టోర్నీలు ఆడనున్న టీమ్?ఇండియాకు కీలకం కానుంది. ఒకవైపు, భారత్ ఆతిథ్యమిచ్చే టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. మరోవైపు, ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి సంపాదించుకోవడం ఇప్పుడు భారత జట్టు ముందున్న అతిపెద్ద సవాల్ మారింది. ముఖ్యంగా సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన పరాజయం భారత టెస్ట్ చరిత్రలోనే ఘోరమైన ఓటమిగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో 2026లో జరిగే టెస్ట్ సిరీస్‌లు భారత జట్టుకు పరీక్షగా మారనున్నాయి. అఫ్గానిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్ పర్యటనల్లో టెస్టులు ఆడనుంది. ఈ క్రమంలో భారత్ తిరిగి ప్రపంచ టెస్ట్ క్రికెట్‌లో తన స్థానం నిలబెట్టుకోగలదా? వైట్‌బాల్ క్రికెట్‌లో 2025లో భారత్ ఆధిపత్యం చలాయించింది. ఛాంపియన్స్ ట్రోఫీ విజయంతో పాటు, టీ20లో నెంబర్ 1 జట్టుగా భారత్ నిలిచింది. నూతన సంవత్సర ఆరంభంలోనే న్యూజిలాండ్‌తో భారత్ వన్డేలు, టీ20 సిరీస్‌లను ఆడనుంది. ఈ పర్యటనలో మొత్తం 3 వన్డేలు, 5 టీ20లు జరుగుతాయి.భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యమిస్తున్న టీ20 ప్రపంచకప్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరుగుతుంది. గ్రూప్-ఏలో ఉన్న భారత్ తన లీగ్ మ్యాచ్‌లను కింది తేదీల్లో ఆడనుంది.వచ్చే ఏడాది టీమ్?ఇండియా దాదాపు 5 టెస్టులు, 18 వన్డేలు, 20 పైగా టీ20లు




(ఆసియా క్రీడలు, వరల్డ్ కప్‌తో కలిపి) ఆడనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడనున్నారు. వీరిద్దరు టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించినందున వన్డేల్లోనే ఆడతారు. కాబట్టి 2026లో ఈ ఇద్దరు లెజెండ్స్ 12 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో మైదానంలో అడుగుపెట్టనున్నారు. అయితే 2026లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు రోహిత్ శర్మ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు.2026వ సంవత్సరంలో భారత మహిళల క్రికెట్ జట్టు ఫుల్ బిజీగా ఉండనుంది. భారత మహిళల జట్టు ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ పర్యటనలో అన్ని ఫార్మాట్లలో మ్యాచ్‌లు జరుగుతాయి.టీ20 ప్రపంచకప్ ముగిసిన వెంటనే, భారత్, ఇంగ్లాండ్ మహిళల జట్ల మధ్య లార్డ్స్ మైదానంలో తొలిసారిగా ఒక టెస్ట్ మ్యాచ్ జరగనుంది. జూలై 10న ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరిగే 20వ ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు పాల్గొంటుంది. గత ఎడిషన్‌లో గెలిచిన స్వర? పతకాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా టీమ్?ఇండియా బరిలోకి దిగుతుంది.

# పాకిస్తాన్ క్రికెటర్లకు చేదు అనుభవం..

2007లో జరిగిన తొలి టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ చేతిలో పాకిస్తాన్ ఓడిపోయింది. 2 ఏళ్ల తర్వాత పాక్ జట్టు ఎలాగైనా కప్ కొట్టాలని మరోసారి ఫైనల్ చేరింది. పాకిస్థాన్ జట్టు 2009 టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో శ్రీలంకను 8 వికెట్ల తేడాతో ఓడించి చరిత్ర సృష్టించింది. పాకిస్థాన్ తొలిసారి టీ2 ఛాంపియన్‌గా నిలిచింది. పొట్టి ప్రపంచ కప్ నెగ్గిన రెండో జట్టుగా నిలిచింది. అయితే, ఆ తర్వాత పొట్టి ప్రపంచ విజేత జట్టు మోసపోయిందనే విషయం మీకు తెలుసా.. తమకు జరిగిన మోసం గురించి పాక్ మాజీ క్రికెటర్ సయీద్ అజ్మల్ తాజాగా వెల్లడించారు. సయీద్ అజ్మల్ఒ క మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 2009 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత పాకిస్థాన్ అప్పటి ప్రధాని విజేత పాకిస్తాన్ జట్టులోని ప్రతి ఆటగాడికి 25 లక్షల రూపాయల చెక్కులు ఇచ్చారట. కానీ ఆ చెక్కులు బౌన్స్ అవ్వడంతో పాక్ ప్లేయర్లు ఎవరికీ ఒక్క రూపాయి కూడా దక్కలేదని సంచలన విషయాన్ని వెల్లడించాడు. ఒక పాకిస్థానీ యూట్యూబ్ ఛానెల్‌లో అతిథిగా పాల్గొన్న సయీద్ అజ్మల్ పొట్టి ప్రపంచ కప్ విజేతగా నిలిచాక తమకు ఎదురైన చేదు అనుభవాన్ని వివరించాడు. "మేము 2009 టీ20 వరల్డ్ కప్ గెలిచి పాక్ తిరిగి వచ్చినప్పుడు, మాకు డబ్బు రాలేదు. ఎందుకంటే మేము ఆ తర్వాత శ్రీలంకలో




# కోమాలో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్

సిడ్నీ: ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డామియన్ మార్టిన్(ఋఎఱవఅ మీఋతీఎఅ).. కోమాలోకి వెళ్లారు. 54 ఏళ్ల వయసున్న ఆ మాజీ బ్యాటర్.. బాక్సింగ్ డే రోజున కోమాలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. మెనింజైటిస్ వ్యాధితో బాధపడుతున్న అతను క్వీన్స్‌ల్యాండ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ అయిన డామియన్ మార్టిన్ ఆస్ట్రేలియా జాతీయ జట్టు తరపున 67 టెస్టులు, 208 వన్డేలు ఆడాడు. ప్రస్తుతం డేమియన్ మార్టిన్‌కు ఇండ్యూస్డ్ కోమా పద్ధతిలో చికిత్స అందిస్తున్నారు. ఆసీస్ మాజీ క్రికెటర్లు సోషల్ మీడియాలో రియాక్ట్ అవుతున్నారు. మార్టిన్‌కు అత్యుత్తమ చికిత్స అందిస్తున్నారని, ఫ్యామిలీ ధైర్యంగా ఉండాలని ఆడమ్ గిల్‌క్రిస్ట్ తెలిపారు.1992 నుంచి 2006 మధ్య కాలంలో ఆస్ట్రేలియా తరపున డామియన్ మార్టిన్ 67 టెస్టులు ఆడాడు.2000 సంవత్సరంలో ఆరేళ్ల గ్యాప్ తర్వాత అతన్ని మళ్లీ జట్టులోకి తీసుకున్నారు. స్టీవ్ వా నేతృత్వంలోని ఆసీస్ జట్టులో అతను కీలక బ్యాటర్‌గా కొనసాగాడు. 2006 యాషెస్ సిరీస్ మధ్యలో అతను అకస్మాత్తుగా రిటైర్ అయ్యాడు. టెస్టుల్లో అతను 46 సగటుతో 4406 పరుగులు చేశాడు. దీంట్లో 13 సెంచరీలు ఉన్నాయి. 2003లో ఆస్ట్రేలియా వన్డే వరల్డ్‌కప్ గెలిచింది. ఆ జట్టులో మార్టిన్ ఉన్నాడు. ఇండియాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మార్టిన్ 88 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. రికీ పాంటింగ్‌తో కలిసి 234 రన్స్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వన్డేల్లో డామియన్ మార్టిన్ 40 సగటుతో 5346 రన్స్ చేశాడు. దీంట్లో అయిదు సెంచరీలు ఉన్నాయి.



# చేతిలో బీరు బాటిల్‌తో.. గోవా రోడ్లపై సారా టెండూల్కర్..

భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ (కుమార్తె సారా టెండూల్కర్ ప్రస్తుతం గోవా వెకేషన్‌లో ఉన్నారు. తన ఫ్రెండ్స్‌తో కలిసి గోవా ట్రిప్‌కు వెళ్లిన సారా.. హాలిడేను ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా సారా టెండూల్కర్‌కు చెందిన ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది.తన ఫ్రెండ్స్‌తో గోవా వీధుల్లో చక్కర్లు కొడుతున్న సారాను చూసిన నెటిజన్లు, అభిమానులు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అయితే, ఆ సమయంలో సారా చేతుల్లో బీర్ బాటిల్ (దీవవతీ దీశీ్‌ర్రవ) ఉండటం గమనార్హం. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీనిపై అభిమానులు, నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. కొందరు పబ్లిక్‌గా బీరు బాటిల్‌తో సారా కనిపించడం పట్ల విమర్శలు గుప్పించగా.. మరికొందరు సారాకు అనుకూలంగా కామెంట్స్ చేస్తున్నారు.





# మెగాస్టార్‌కు నేను వీరాభిమానిని : నవీన్ పోలిశెట్టి

ఆడియన్స్ 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా చూసి తమ సినిమాకు వస్తారని ఆకాంక్షించిన నవీన్ మెగాస్టార్ చిరంజీవికి తాను వీరాభిమానినని హీరో నవీన్ పోలిశెట్టి పేర్కొన్నారు. నవీన్ హీరోగా, దర్శకుడు మారి తెరకెక్కించిన చిత్రం 'అనగనగా ఒక రాజు' జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది. చిత్ర ప్రచారంలో భాగంగా 'అనగనగా ఒక రాజు పెళ్లి రిసెప్షన్' పేరుతో నిర్వహించిన ఈవెంట్‌లో నవీన్.. సంక్రాంతికే వస్తున్న మెగాస్టార్ చిరంజీవి సినిమా 'మన శంకరవరప్రసాద్ గారు'తో పోటీపై మీడియా ప్రశ్నించగా, మెగాస్టార్ పై తన అభిమానాన్ని వెల్లడించారు. సామాన్య కుటుంబంలో పుట్టినవారు కూడా స్టార్‌గా ఎదగవచ్చని చిరంజీవి ఎంతో మందికి స్ఫూర్తినిచ్చారని, ఈరోజు తన లాంటి ఎంతోమంది ఇండస్ట్రీలోకి వచ్చి హీరోలుగా గుర్తింపు తెచ్చుకున్నారంటే దానికి కారణం మెగాస్టారేనని పేర్కొన్నారు. ఆడియన్స్ అందరూ ఆయన నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా చూసి తమ సినిమా చూడటానికి వస్తారని అనుకుంటున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను ఆయనకు వీరాభిమానినని చెప్పుకున్నారు.

అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి హీరోగా చిత్రీకరించిన 'మన శంకరవరప్రసాద్ గారు' మూవీ సంక్రాంతి సందర్భంగా జనవరి 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తుండగా, నవీన్ హీరోగా నటించిన చిత్రం 'అనగనగా ఒక రాజు' జనవరి 14న థియేటర్లలో విడుదల అవుతోంది.




# ప్రభాస్ 'రాజా సాబ్' చిత్రంలో 'అనిత'గా రిద్ధి కుమార్...

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, ప్రముఖ దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్ థ్రిల్లర్ చిత్రం 'ది రాజా సాబ్' నుంచి మరో ఆసక్తికరమైన అప్డేట్ వచ్చింది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న నటి రిద్ధి కుమార్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం బుధవారం విడుదల చేసింది. ఈ సినిమాలో ఆమె 'అనిత' అనే పాత్రలో కనిపించనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సోషల్ మీడియా వేదికగా ఈ పోస్టర్‌ను పంచుకుంటూ.. "ది రాజా సాబ్ ప్రపంచం నుంచి అనితను కలవండి. సహజంగానే మిమ్మల్ని ఆకర్షించే వ్యక్తిత్వం ఆమెది" అంటూ ఆసక్తికరమైన క్యాప్షన్ జోడించింది.

ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో భారీ అంచనాలను రేకెత్తించింది. హారర్ అంశాలకు మారుతి మార్క్ కామెడీ తోడవ్వడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా ప్రభాస్ హిప్నోటైజ్ అయ్యే సన్నివేశాలు, వీటీవీ గణేశ్ తో సాగే సంభాషణలు నవ్వులు పూయిస్తాయని ట్రైలర్ ద్వారా స్పష్టమైంది. మరోవైపు ఈ చిత్రంలో సంజయ్ దత్ ఒక ఎక్సార్సిస్ట్‌గా, హిప్నాటిస్ట్‌గా కనిపించనున్నారు. ఇక ప్రభాస్ డెమన్ (దెయ్యం) గెటప్‌లో సిగార్ తాగుతూ, తలక్రిందులుగా కూర్చున్న షాట్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రభాస్ కెరీర్‌లోనే ఇది తొలి పూర్తి స్థాయి హారర్ ఎంటర్టైనర్ కావడం విశేషం. ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. తమన్ సంగీతం, కార్తీక్ పళని సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రం 2026 జనవరి 9న థియేటర్లలో సందడి చేయనుంది.



# యశ్ 'టాక్సిక్' నుంచి నయనతార క్రేజీ ఫస్ట్ లుక్ విడుదల

'కేజీఎఫ్ 2'తో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన రాకింగ్ స్టార్ యశ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. గీతు మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఈ రోజు నయనతార ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'గంగ' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఒక భారీ క్యాసినో బ్యాక్‌డ్రాప్‌లో.. చేతిలో గన్ పట్టుకుని, కళ్లలో తీక్షణతతో నయనతార ఎంతో స్టైలిష్‌గా, అంతే ప్రమాదకరంగా కనిపిస్తున్నారు. ఆమె హావభావాలు సినిమాలోని ఇంటెన్సిటీని, భారీతనాన్ని తెలియజేస్తున్నాయి. ఈ పాత్ర గురించి డైరెక్టర్ గీతు మోహన్ దాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నయనతార స్టార్ డమ్ గురించి, ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ గురించి మనందరికీ తెలిసిందే. కానీ 'టాక్సిక్'లో ఆమెలోని సరికొత్త నటనా ప్రతిభను చూస్తారు. షూటింగ్ జరుగుతున్న కొద్దీ గంగ పాత్ర ఆత్మకు, నయనతార వ్యక్తిత్వానికి చాలా దగ్గరి పోలికలు ఉన్నాయని నేను గమనించాను" అని ఆమె పేర్కొన్నారు.

ఈ చిత్రంలో ఇప్పటికే కియారా అద్వానీ 'నాడియా'గా, హుమా ఖురేషి 'ఎలిజబెత్'గా నటిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. యశ్, వెంకట్ కే నారాయణ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా, నేషనల్ అవార్డ్ విన్నర్ రాజీవ్ రవి సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. జాన్ విక్ ఫేమ్ జేజే పెర్రీతో పాటు అన్బరివ్ మాస్టర్స్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు పలు భాషల్లో డబ్ చేయనున్నారు. ఉగాది, ఈద్ పండుగలను పురస్కరించుకుని 2026 మార్చి 19న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.





# ప్రముఖ బాలీవుడ్ క్రిటిక్ తరణ్ ఆదర్శ్‌పై తమన్ ఫైర్

బాలీవుడ్ ట్రేడ్ వర్గాల్లో పేరున్న అనలిస్ట్ తరణ్ ఆదర్శ్‌పై టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఒక్కసారిగా సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారానికి కారణం రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'ది రాజాసాబ్' ట్రైలర్ 2.0. తాజాగా ఈ ట్రైలర్ రిలీజ్ కావడంతో సోషల్ మీడియాలో హంగామా నెలకొంది. తరణ్ ఆదర్శ్ కూడా ట్రైలర్‌పై తన అభిప్రాయాన్ని ట్విట్టర్‌లో షేర్ చేశాడు. అయితే ఆ ట్వీట్‌లో సినిమా మ్యూజిక్ డైరెక్టర్ అయిన ఎస్.ఎస్. తమన్ పేరును ప్రస్తావించకపోవడం వివాదానికి దారితీసింది. ఈ విషయం గమనించిన తమన్ అభిమానులు వెంటనే స్పందించారు. "ఇంత పవర్‌ఫుల్ ట్రైలర్‌కు మ్యూజిక్ ప్రధాన కారణం. అయినా తమన్ పేరు ఎందుకు లేదు?" అంటూ తరణ్ ఆదర్శ్‌ను సోషల్ మీడియాలో ప్రశ్నించారు. ఈ చర్చ కాస్తా వైరల్ అవడంతో చివరికి స్వయంగా తమన్ రంగంలోకి దిగాడు. తన అధికారిక ట్విట్టర్ ఖాతా నుంచే స్పందించిన ఆయన, **Music by Thaman S. This is my Twitter ID**అంటూ తన ఖాతాను ట్యాగ్ చేస్తూ ఘాటుగా రిప్లై ఇచ్చాడు. ఈ ఒక్క లైన్ కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉండగా, కొంతమంది నెటిజన్లు మాత్రం తరణ్ ఆదర్శ్ ఉద్దేశపూర్వకంగానే తమన్ పేరు వదిలేశాడని అభిప్రాయపడుతున్నారు. బాలీవుడ్‌లో సౌత్ టెక్నీషియన్లకు సరైన క్రెడిట్ ఇవ్వకపోవడం ఇదే మొదటిసారి కాదని కూడా కామెంట్లు చేస్తున్నారు. తాజాగా విడుదలైన ట్రైలర్ 2.0లో ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను మెప్పించింది. మొత్తానికి, 'ది రాజాసాబ్' ట్రైలర్ 2.0 చుట్టూ సినిమా కంటే ముందే సోషల్ మీడియాలో మ్యూజిక్, క్రెడిట్‌లపై చర్చలు జరుగుతున్నాయి. ఈ వివాదం సినిమా మీద ఉన్న క్రేజ్‌ను మరింత పెంచుతోందని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# తొలిసారిగా నటుడిగా ఏఆర్ రెహ్మాన్...

ప్రపంచ ప్రఖ్యాత సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ తన అభిమానులకు భారీ సర్ ప్రైజ్ ఇవ్వనున్నారు. దశాబ్దాలుగా తన సంగీతంతో కోట్లాది మందిని ఉర్రూతలూగించిన ఆయన, ఇప్పుడు వెండితెరపై నటుడిగా అరంగేట్రం చేస్తున్నారు. ప్రభుదేవా ప్రధాన పాత్రలో మనోజ్ ఎన్.ఎస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మూన్‌వాక్' చిత్రంలో రెహమాన్ నటించనున్నారు. బిహైండ్‌వుడ్స్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన క్యారెక్టర్ పోస్టర్లు తాజాగా విడుదలై ఆసక్తిని రేపుతున్నాయి.



విశేషమేమిటంటే.. ఈ చిత్రంలో రెహమాన్ సంగీత దర్శకుడిగా కాకుండా, ఒక కల్పిత పాత్రలో కనిపించనున్నారు. ఆయన ఇందులో ఓ 'కోపమున్న యువ దర్శకుడి' పాత్రను పోషిస్తున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. అంతేకాకుండా, తన కెరీర్లో తొలిసారిగా ఈ సినిమాలోని మొత్తం ఐదు పాటలను రెహమానే స్వయంగా పాడటం మరో విశేషం. ఈ సందర్భంగా దర్శకుడు మనోజ్ ఎన్.ఎస్ మాట్లాడుతూ.. "ప్రభుదేవా, ఏఆర్ రెహమాన్‌లతో కలిసి 'మయిలే' అనే పాటను షూట్ చేయడం అద్భుతమైన అనుభవం. ఈ పాటలో రెహమాన్ సార్ కనిపిస్తారు. ఆ తర్వాత నేను చెప్పిన కథ నచ్చడంతో ఆయన సినిమాలో ఒక పూర్తి స్థాయి సన్నివేశంలో నటించడానికి ఒప్పుకున్నారు. ఇది ప్రేక్షకులకు కచ్చితంగా సర్ ప్రైజ్ ఇస్తుంది" అని తెలిపారు. ఇక ఈ చిత్రంలో ప్రభుదేవా 'బాబుట్టి' అనే యువ కొరియోగ్రాఫర్ పాత్రలో నటిస్తుండగా, ప్రముఖ కమెడియన్ యోగి బాబు ఏకంగా మూడు విభిన్న పాత్రల్లో (కవరిమాన్ నారాయణన్, ఆట్టుక్కాల్ అళగు రాజా, దుబాయ్ మాథ్యూ) కనిపించనున్నారు. వీరితో పాటు అర్జున్ అశోక్, అజు వర్గీస్, రెడిన్ కింగ్స్ లే తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని 2026 మే నెలలో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

# మూడేళ్లలోనే రూ. 13 కోట్లు సంపాదించిన ఐబొమ్మ రవి

ఐబొమ్మ రవి వ్యవహారం రోజురోజుకు మరింత సంచలనంగా మారుతోంది. పోలీసులు చేపట్టిన లోతైన దర్యాప్తులో అతడి అక్రమ కార్యకలాపాల చిట్టా ఒక్కొక్కటిగా బయటపడుతోంది. కేవలం మూడేళ్ల వ్యవధిలోనే ఐబొమ్మ రవి సుమారు రూ.13 కోట్ల వరకు సంపాదించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఆదాయంలో దాదాపు రూ.10 కోట్లను పూర్తిగా విలాసవంతమైన జీవనశైలికే ఖర్చు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఖరీదైన పబ్‌లు, ఫైవ్ స్టార్ హోటళ్లు, లగ్జరీ ప్రయాణాలు... ఇలా హైఫై లైఫ్ గడపడమే అతడి ప్రధాన లక్ష్యంగా మారిందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రవి బ్యాంక్ ఖాతాల్లో ఉన్న సుమారు రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారు. దర్యాప్తులో మరో షాకింగ్ విషయం ఏమిటంటే ఐబొమ్మ రవికి పైరసీపై ఆసక్తి ఇప్పటిది కాదు. 2007 నుంచే అతడికి ఈ అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలనే ఆలోచన ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అప్పటి నుంచే తన స్నేహితుల సర్టిఫికెట్లు, ఐడెంటిటీ డాక్యుమెంట్లను వారి తెలియకుండానే దొంగిలిస్తూ అక్రమాలకు పాల్పడినట్టు సమాచారం. ప్రహ్లాద్, అంజయ్య, కాళీ ప్రసాద్ వంటి వ్యక్తుల ఆధార్, పాన్ వంటి కీలక పత్రాలను సేకరించి... వాటిపై తన ఫోటోను అతికించి ఫేక్ డాక్యుమెంట్లు తయారు చేశాడు. ముఖ్యంగా ప్రహ్లాద్ పేరుతో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ తెరిచినట్లు పోలీసులు నిర్ధారించారు.

